# భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలి



- శాంతి భద్రతలపై ప్రత్యేకంగా నిఘా ఉంచాలి
- గూగూడు కుళ్లాయి స్వామిని దర్శించుకున్న అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం, జులై 04 మనంబ్యూరో :** మతసామరస్యానికి ప్రతీకగా గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతోందని, కనుక భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండాచూడాలనిఅనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ సూచించారు.. శుక్రవారం నార్పల మండలంలోని, గూగూడు కుళ్లయిస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా

మిగతా 2లో


# మనం



## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శనివారం - 5 - జూలై - 2025 : పేజీలు 12


# నిర్మాణంలో నాణ్యతలేని యర్రగుంట పిహెచ్ సి




- భవిష్యత్ లేని ఆసుపత్రి భవనాలు అవసరమా?... ప్రారంభం కాక ముందే గోడలు పగుళ్ళు
- అధికారుల అవినీతి వల్లే నాసిరకం నిర్మాణం
- భవనం పూర్తిస్థాయిలో పగుళ్లకు గురికాకముందే, జాగ్రత్తలు తీసుకోవాలి
- లేదంటే కోట్లాది రూపాయలు వెచ్చించిన ప్రజల సొమ్ము దుర్వినియోగం పాలవుతుంది
- అధికారులు స్పందించి పగుళ్లు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి
- ప్రజలు కోరుచున్నారు

**కణేకల్ జూలై 4 మనంన్యూస్ :** మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో గత వైసిపి ప్రభుత్వం లో నిర్మాణం చేపట్టిన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనుల్లో డొల్లతనం బయటపడుతోంది.ఇందుకు కారణం నిర్మాణం చేపట్టు సమయంలో నాణ్యతలేని ఇసుక, సిమెంట్, వాటర్ క్యూరింగ్ లేకపోవడంతోనే పగుళ్ళు బయట పడుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇలాంటి నాసిరికం భవనం గత వైసీపీ ప్రభుత్వంలో నిర్మాణం చేపట్టారు,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేటికీ ప్రారంభానికి నోచుకోలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే దాదాపు

మిగతా 2లో



# శ్రీరాముడని నమ్మితే ముంచేసాడు..!

- ✦ మెటాఫోర్సులో పెద్ద ఎత్తున మోసాలు చేసిన ప్రభుత్వ ఉద్యోగి
- ✦ అనంతపురం ఆన్లైన్ యాప్ మోసాల్లో రెండో వ్యక్తిగా ఆర్టీసీ ఉద్యోగి
- ✦ మూడో వ్యక్తిపై రేపు మూడో కథనం
- ✦ గుంతకల్లులో గుట్టు చప్పుడు కాకుండా పంచాయతీ చేసిన బహుజన సమాజ్ పార్టీ నాయకులు

*అనంతపురం జిల్లాలో మెటా ఫోర్స్ మోసగాళ్లు ఒక్కొక్కరుగా బయటపడుతున్నారు. తీగ లాగితే డొంక కదిలినట్లు మనంలో శుక్రవారం వెలువడిన కథనం జిల్లాలో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో మరికొన్ని వాస్తవాలు మనం దృష్టికి వచ్చాయి. మెటా ఫోర్స్ పేరుతో ముగ్గురు మోసాలకు పాల్పడినట్లు బాధితులు మనం దృష్టికి తెచ్చారు. మొదటి వ్యక్తి వ్యాపారి కాగా, రెండో వ్యక్తి ప్రభుత్వ అధికారి కావడం విశేషం. వీరిద్దరితో పాటు మూడో వ్యక్తి కూడా పెద్ద ఎత్తున మోసాలకు పాల్పడ్డాడు. మూడో వ్యక్తిపై రేపు ప్రత్యేక కథనం. ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులను పెద్ద ఎత్తున మోసం చేసి దోపిడీ చేసిన ప్రభుత్వ ఉద్యోగి శ్రీరాముని పేరు పెట్టుకోవడం అతనికి కలిసొచ్చింది. శ్రీరాముడు అని చాలామంది భావించారు భావించారు. అతని లోపల ఉన్న మోసగాడిని గుర్తించలేకపోయారు.*



**అనంతపురం జూలై 4 మనంన్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగి కావడంతో చాలా మంది అతని మాటలు నమ్మి డబ్బులు ఆన్లైన్లో పెట్టుబడి పెట్టారు. ఆ ఉద్యోగి ఆన్లైన్లో పెట్టుబడి పెట్టిస్తున్నట్లు నమ్మించి మొత్తం కాచేశాడు. రేపు వెలువడనున్న కథనంలో ప్రధాన వ్యక్తిగా ఉన్న మూడో వ్యక్తి కూడా ఇదే విధంగా వ్యక్తులను నమ్మించి పెద్ద మొత్తంలో వసూలు చేసుకున్నాడు.ఈ విధంగా ఈ ముగ్గురు వ్యక్తులు జిల్లా వ్యాప్తంగా కోట్ల రూపాయలు ప్రజల సొమ్మును దోచుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. ముగ్గురి వ్యక్తుల పూర్తి వివరాలను

మిగతా 2లో

# అడవుల్లో అగ్ని కణం... ఆరని దివిటి అల్లూరి సీతారామరాజు

**అనంతపురం , కలెక్టరేట్ జూలై 4 మనం న్యూస్ :** అనంతపురం జిల్లా కలెక్టర్ లోని రెవెన్యూ భువన్ నందు శుక్రవారం ఉదయం జిల్లా గిరిజన సంక్షేమ మరియు పర్యటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముందుగా గిరిజన పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రార్థన గీతం ఆలాపన జరిగింది. అనంతరం ముఖ్య అతిథులు జ్యోతి ప్ర చేసి అల్లూరి చిత్రపటానికి పుష్పాంజలి చేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సవాధ్యక్షులు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూఅల్లూరి సీతారామరాజు అన్నది ఒక పేరు కాదని అది ఒక సమూహ శక్తి, స్వతంత్ర సంగ్రామ భేరి అని పేర్కొన్నారు. ఉత్తర భారత దేశంలో స్వతంత్రోద్యమం ఎగసి పడుతుంటే తెలుగు రాష్ట్రంలోని

మిగతా 2లో



- ❍ అల్లూరి జీవితం ఆదర్శనీయం
- ❍ ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి
- ❍ వేడుకల్లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

# మితిమీరుతున్న ప్రయివేట్ ఫైనాన్స్ ఏజెన్సీ నిర్వాహకులు



**అనంతపురం జులై 4 మనంన్యూస్ :** జిల్లాలో ప్రయివేట్ ఫైనాన్స్ సంస్థలు చట్టవ్యతిరేకంగా ప్రయివేట్ వ్యక్తుల్ని నియమించుకుని రౌడీలని తహలపించే స్థాయిలో దౌర్జన్యానికి దిగుతూ వెహికిల్ లోన్ తీసుకున్న వినియోగ దారులను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇటీవల అనంతపురం నగరంలో చోళమండలం ఫైనాన్స్ కంపెనీ వారి పేరు చెప్పి "లేబర్ ఫోర్స్ రికవరీ ఏజెన్సీ "వారు నగరంలోని ఒక ఇంటి దగ్గరికి వెళ్లి ఇంటి యజమాని లేనప్పుడు ,ఇంట్లో వాళ్ళ అనుమతి లేకుండా గేటు తీసుకుని వెళ్లి ఇంటి మేము రికవరీ ఎజెంట్లము ఈ బండిని మేము సీజ్ చేసి తీసుకెళు_న్నాము అని యజమాని, భార్య, కొడుకుతో దౌర్జన్యంగా వ్యవరించి ఆవరణలో ఉన్న బైక్ని తీసుకెళ్లడానికి ప్రయత్నం చేయగా ఆ యువకుడు వారి నాన్నకు

మిగతా 2లో

# కాసులు కురిపిస్తున్నబొగ్గు అక్రమ రవాణా



మిగతా 2లో

## మామూళ్ల మత్తులో అటవీ శాఖ అధికారులు



**ముదిగుబ్బ జూలై 4, మనంన్యూస్ :** బొగ్గు అక్రమ రవాణా అక్రమార్కులకు కాసులు కురిపిస్తోంది. పర్యావరణానికి ముప్పు వాటిల్లించి కొందరు స్వార్ధపరులు బొగ్గు అక్రమ రవాణా చేసి జేబులు నింపుకుంటున్నారు. వివరాల మేరకు ముదిగుబ్బ మండలంలోని మల్లేపల్లె, వలిమి చెర్లోపల్లి, కొడ వండ్లపల్లి, ఈదులపల్లి ఉప్పలపాడు,పీసీరేవు, మార్తాడు, నల్లజెర్లోపల్లి, నల్లయకుంటపల్లి పల్లి, యాకర్లకుంటపల్లి, గుంజెపల్లి తదితర

## శ్రీరాముడని నమ్మితే ముంచేసాడు..!

మరోకథనంలో పాఠకులకు వివరించనున్నాం. ఇదిలా ఉండగా గుంతకల్లులో మెటాఫోర్స్‌తోమోసాలకుపాల్పడినఒకవ్యక్తితననుబయటపడవేయాలని బహు జనసమాజ్‌పార్టీనాయకులనుఆశ్రయించినట్లు తెలిసింది. మెటా ఫోర్స్ పేరుతో మోసాలకు పాల్పడిన వ్యక్తులు బయటపడడం కోసం ఈ విధంగా రాజకీయ పార్టీల నాయకులను ప్రసన్నం చేసుకునే పనిలో లీనమైపోయినట్లు తెలిసింది.

## మితిమిరుతున్న ప్రయివేట్ ఫైనాన్స్ ఏజెన్సీ నిర్వాహకులు

ఫోన్ చేసి చెప్పగా...ఆయన ఏజెన్సీ వారితో ఫోన్‌లో మాట్లాడటం జరిగినది.నేను మీ ఆఫీస్ కి వచ్చి ఫైనన్స్ కంపెనీ వారితో మాట్లాడుతాను అని చెప్పగా....లేబర్ ఫోర్స్ ఏజెన్సీ కి చెందిన వ్యక్తి బైక్ యజమాణితో దురుసుగా మాట్లాడడం జరిగినది.ని బండిని కచితంగా సీజ్ చేస్తా ఏం చేస్తావోచేసుకోఅనిచాలాలెంజింగ్‌గా మాట్లాడి యజమానిని భయభ్రాంతులకు గురిచేసాడు.రిజర్వు బ్యాంకు గైడ్ లైన్స్ ప్రకారం 3వ పార్టీ రికవరీ ఏజెంట్లను పెట్టకూడదు అని చెప్పినప్పటికీ ప్రవేట్ ఫైనాన్స్ సంస్థలు రిజర్వు బ్యాంకు ఆదేశాలను తుంగలో తొక్కి ఇలా చట్ట విరుద్ధంగా ఇలాంటి రౌడీ మూకల్ని నియమించుకుని దౌర్జన్యానికి దిగుతున్నారు. పోలీసులు కూడా ఇలాంటి వారి పట్ల చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.


## కాసులు కురిపిస్తున్న బొగ్గు అక్రమ రవాణా

గ్రామాల్లో పెద్ద ఎత్తున అక్రమ రవాణాకు తరలిపారు. ఈ గ్రామాల పరిధిల్లోని పచ్చని చెట్లను నరికి బొగ్గును కాలుస్తున్నారు. వాటిని సంచుల్లో నింపి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. బొగ్గును ప్రత్యేక లారీల్లో తరలించి సొమ్ము చేసుకుంటున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బొగ్గు వ్యాపారంలో లక్షల రూపాయలు గడించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా యథేచ్ఛగా లారీల్లో బొగ్గును అక్రమంగా తరలించి సొమ్ము చేసు కుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఆయా గ్రామాల్లోని అటవీ భూ ములు, ఫారెస్ట్ రిజర్వ్ భూముల్లో, మరి కొన్ని ప్రైవేటు భూముల్లోనే పచ్చని చెట్లను ధ్వంసం చేయడంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోందని ఆయా గ్రామ ప్రజలు వాపోతున్నారు. కొందరు గ్రామ ప్రజలు లారీల్లో అక్రమంగా రవాణా అవుతున్న బొగ్గు లోడును అడివిశాఖ అధికారులకు పట్టించినా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ముడుపులు తీసుకుని వదిలేస్తున్నా రన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పం దించి బొగ్గు అక్రమ రవాణాలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## నిర్మాణంలో నాణ్యతలేని యర్రగుంట పిహెచ్‌సి

ఆ భవనంలో ఎక్కడపడితే అక్కడ గోడలు పగుళ్లే దర్శనమిస్తున్నాయి. ఇం దుకు భవన నిర్మాణంలో నాణ్యత లోపాలే కారణం. గత ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి అట్టహాసంగా నిర్మించిన భవనం నిర్మించిన పనుల్లో నాణ్యత లేమి పై ప్రజల్లో చర్చ కొనసాగుతోంది. పనులు ప్రారంభం నుండి ముగిసే వరకు భవన నిర్మాణ పనులను జిల్లా యంత్రాంగం పర్యవేక్షిం చిందా?, పర్యవేక్షించి ఉంటే ఇలా సంవత్సరాలు గడవకముందే నాసిరకం పనులుఎలాబయటపడతాయని ప్రజల్లో చర్చనీయాంకంగా మారింది. నూతన భవన నిర్మాణాన్ని చేపడితే ఆ భవనం ప్రారంభం కాకముందే ఇష్టాను సారంగా గోడ పగళ్ళు దర్శనమిస్తున్నాయి. ప్రజల సొమ్మును, ప్రభుత్వ ఖజా నాతో భవన నిర్మాణాలు చేపట్టి సంవత్సరాల గడవకముందే ఇలా నాసిరకం లేకుండా దర్శనం ఇవ్వడం ఏమిటని ప్రజలు ఆశ్చర్య పడుతున్నారు. దీనికి బాధ్యులు అధికారులా?, కాంట్రాక్టులా? ఎవరి లోపమో ఉన్నత స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి నాసిరకంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని పరిశీలించి, మిగిలిన గోడలు, స్లాబ్, ఇలా అనేక రకాల పనులు నాణ్యతగా ఉన్నాయా లేదా అనే దానిపై తనిఖీలు చేపట్టి భవనం పూర్తిస్థాయిలో పగుళ్లు రాకుండా చూడాలని ప్రజలు, రోగులు కోరుచున్నారు.

## అదుపుతప్పి బోల్తా పడిన సిమెంట్ లారీ




**కుందుర్పి,జూలై 04, మనం న్యూస్:**
మండలపరిధిలోని మలయానూర్ గ్రామ శివారులో శుక్రవారం మహా సిమెంట్ కు సంబంధించిన లారీ బోల్తా పడింది. ఈ లారీ బనగానపల్లి నుండి చిక్క మంగ ళూరుకువెళుతున్న మహా సిమెంట్ లారీ అదుపుతప్పి కింద పడింది. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఈ లారీలో దాదాపుగా 35 టన్నుల మహా సిమెంట్ అనగా 700 బస్తాలు ఉన్నట్లు డ్రైవర్ తెలిపారు. ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయిసిమెంట్‌లారీ అదుపుతప్పి కింద పడినట్లు స్థానికులు తెలిపారు.

# అడవుల్లో అగ్ని కణం... ఆరని దివిటి అల్లూరి సీతారామరాజు

పశ్చిమగోదావరి జిల్లా అడవుల్లో అగ్నికణంలా అల్లూరి సీతారామరాజు పుట్టారని అన్నారు. తెల్లవారి బానిస సంకెళ్లకు వ్యతిరేకంగా మొదట పోరాటం చేసిన వీరుడు సీతారామరాజు అన్నారు. మన్యం ప్రాంతంలో గిరిజనులు సమీకరించి బ్రిటిష్ ప్రభుత్వం పై తిరుగుబాటు చేశారన్నారు. కొన్నేళ్లపాటు సమరశీల ఉద్యమాలకు అల్లూరు సీతారామరాజు నాయకత్వం వహించి.. స్వతంత్రం కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయలేదన్నారు. తెల్లవాడి తుపాకీ గుళ్లకు రొమ్ము విరిచి ఎదురు నిలబడి ప్రాణ త్యాగం చేసి స్వతంత్ర ఉద్యమ జ్వాలలను రగిలించి వెళ్లారన్నారు. ఆ మన్యం వీరుని స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు పెద్ద పీట వేస్తోందన్నారు. ఎంపీ నిధుల్లో 25 లక్షలరూపాయలు కచ్చితంగా వారికి ఖర్చు పెట్టేలా ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. సింగనమల నియోజకవర్గం లోని బుక్కరాయ సముద్రంలో రూ.4 కోట్లతో గురుకుల పాఠశాల నిర్మాణం చర్యలు ప్రభుత్వం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే అనంతపురంమున్సిపాలిటీలో ఎస్టీలకు 7 శాతం రిజర్వేషన్లు కల్పించాలని పలువురు గిరిజన సంఘాల ప్రతినిధులు తనను కోరారని ఈ అంశంలో వచ్చే కౌన్సిల్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. విద్యార్థులకు అదనంగా గురుకుల పాఠశాలలో సీట్లు పెంచాలని విజ్ఞప్తి చేశారని.. ఈ విషయాన్ని రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సీట్లు పెంచేలా చూస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారు.అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవితం మనందరికీ ఒక గర్వకారణమే కాక ఒక మార్గదర్శక శిఖరంగా నిలుస్తోందని అని అన్నారు. అల్లూరి చూపిన ధైర్యం త్యాగం దేశభక్తి మనమందరం స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు సేవలను చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. తన పార్లమెంట్ పరిధిలో ఉన్న గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన మేరకు చర్యలు తీసుకొని గిరిజన అభ్యున్నతికి కృషి చేస్తామని ఎంపీ తెలిపారు. సింగనమల నియోజకవర్గం లోని బుక్కరాయసముద్రం మండల పరిధిలో గిరిజనుల విద్యార్థుల కోసం ఎంపీ నిధుల ద్వారా సుమారు రూ.4 కోట్ల తో నూతనంగా గురుకుల పాఠశాల నిర్మాణం పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా గిరిజన సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు త్యాగాన్ని భారతదేశం మర్చిపోలేదని 1986లో భారత ప్రభుత్వం ఆయనపై స్మారక పోస్టల్ స్టాంప్ ను విడుదల చేసినట్లు ఎంపీ తెలిపారు. అలాగే స్వాతంత్ర అమృత మహోత్సవాలలో భాగంగా 22 సంవత్సరం లో అల్లూరి 125వ జయంతిని పురస్కరించుకొని విశాఖపట్నం జిల్లాలోని ప్రాంతాన్ని ఆయన పేరుట అల్లూరి సీతారామరాజుల్లగా మార్చడం రాష్ట్ర చరిత్రలోనే ఒక కీలక ఘట్టమని మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జీవితం స్వాతంత్ర చరిత్రలో అజరామరంగా నిలిచిపోతుందని ఎంపీ తెలిపారు. అంతేగాక ఇటీవల విశాఖపట్నంలో జరిగిన ప్రపంచ యోగ దినోత్సవం నాడు సుమారు 25 వేల మంది గిరిజన విద్యార్థులు యోగా కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం పట్ల గౌరవ దేశ ప్రధాని నరేంద్ర మోది, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక అభినందనలు ప్రశంసలు తెలియజేసినట్లు ఎంపీ గుర్తు చేశారు. గిరిజన సమాజాభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ నేటి యువత అల్లూరి దేశభక్తిని ఆదర్శంగా తీసుకోవాలని, వారి ఆశయాలకు అనుగుణంగా స్ఫూర్తిదాయకంగా దేశానికి సేవలందించాలని పిలుపునిచ్చారు. స్వరాజ్య సంగ్రామం చరిత్రలో జాతికి అల్లూరి సీతారామరాజు చేసిన సేవలు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖింప బడతాయన్నారు. ముఖ్యంగా స్వాతంత్రం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగం చేసిన మహనీయుడని కలెక్టర్ తెలిపారు. గిరిజనుల ప్రజల సంక్షేమం, అభివృద్ధి తో పాటు హక్కుల సాధనకు అల్లూరి సీతారామరాజు చేసిన సేవలు ఎన లేనివని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు దేశభక్తి కలిగిన మహనీయుడని మానవతావాదిగా నాయకత్వ లక్షణాలతో విలక్షణమైన వ్యక్తిత్వాన్ని కలిగి నిత్యం ధ్యానం పూజలతో జీవన శైలి ని కొనసాగిస్తూ గొప్ప స్వాతంత్ర సమరయోధుడిగా అవతరించారని జాయింట్ కలెక్టర్ తెలిపారు. గిరిజన తెగలకు సంబంధించిన మాన్యం ప్రాంతాల్లోని గిరిజన ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి వారి సమస్యల పట్ల చెల్లించి ఆనాడు బ్రిటిష్ వారితో పోరాడి మాన్యప్రాంత ప్రజలకు ఎంతో న్యాయం చేశారని అతి చిన్న వయసులోనే వీరమరణం పొందిన అల్లూరి సీతారామరాజు సేవలను గుర్తించి ప్రభుత్వం నేడు అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుండే మహనీయుల త్యాగాలను గుర్తుంచుకోవాలని, స్వాతంత్ర సమరం కోసం పోరాడిన గొప్ప పోరాటయోధుడైన అల్లూరి జీవితాన్ని తెలుసుకొని స్ఫూర్తిదాయకులు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ సంఘాలకు చెందిన ప్రతినిధులు కార్పొరేషన్ డైరెక్టర్లు కూడా అల్లూరి సీతారామరాజు జాతికి చేసిన సేవలు గురించి కార్యక్రమంలో వివరించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన అనంతపురం గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన స్నేహలత విద్యార్థిని అల్లూరి సీతారామరాజు వేషధారణ పాత్ర ఆహుతలను ఎంతగానో ఆకట్టు కుంది.ఈ కార్యక్రమంలో డీఆర్వో మలోలా ,. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయులు, పర్యాటకశాఖ అధికారి జయ కుమార్ , గిరిజన పాఠశాలల విద్యార్థులు వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు పోతుల లక్ష్మీనం సింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, నాయకులు సాకే లక్ష్మీనరసింహ, సుధాకర్ యాదవ్, దలవాయి వెంకటనారాయణ, వన్నురప్ప, నెట్టెం బాలకృష్ణ, దాదా ఖలందర్, ఇస్మాయిల్, బండి కాశీ విశ్వనాథ్, ఈడిగ నాగభూషణం, వేలూరు మారుతి నాయుడు, డాక్టర్ హరి, మనోహర్, రామకృష్ణ, పలువురు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాల ప్రతినిధులు ,విజిలెన్స్ కమిటీ సభ్యులు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలి





ఆంజనేయస్వామి, కుళ్లాయ స్వామిని ఎంపీ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రెండు, మూడు రోజుల్లో భక్తులు సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. పోలీస్ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, శాంతి భద్రతలపై ప్రత్యేకంగా నిఘా ఉంచాలన్నారు. క్యూలైన్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు.భక్తులకు తగినభద్రత కల్పించి చక్కటి దర్శనాన్ని కల్పించాలని డిఎస్పికి, పోలీస్ అధికారులకు, సిబ్బ ందికి సూచించారు.ముఖ్యంగా క్యూలైన్ లలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బాధ్యత తీసుకోవాలని, సమస్యలు లేకుండా చూడాలని ఆలయ ఈవోకి సూచించారు.- ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపుని సందర్శించి దైవ దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. గూగూడులో పార్లమెంట్ నిధులతో ఏర్పాటు చేస్తున్న నూతన వాటర్ ప్లాంట్ ని స్థానిక అధికారులు, నాయకులతో కలిసి సందర్శించారు. వీలైనంత త్వరగా ప్లాంట్ ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. క్యూలైన్ లో ఉన్న చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఐసిడిఎస్ సిబ్బందికి సూచించారు.భక్తులకు త్రాగునీరు,ఇతర అవసరాలకు నీటిని సరైన సమయంలో అందించాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశిం చారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను దిగ్విజయ ంగా పూర్తి చేయాలన్నారు. పారిశుధ్యం మెరుగునకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులందరితో సమావేశాన్ని నిర్వహించారు. గ్రామంలోనూ,ఆలయ పరి సరాలను,పరిశుభ్రంగా ఉంచాలన్నారు.కార్యక్రమంలో ఆర్డీఓ కేశవ నాయుడు, డిఎస్పీవెంకటేశ్వర్లు,ఎంపీడీఓ,తహసీల్దార్,ఈవోశోభారాణి, ఇతర అధికారులు, సిబ్బంది,స్థానికనాయకులు, గూగూడు సర్పంచ్ రమణమ్మ, సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మిద్దెల నరసింహులు, రైల్వే బోర్డు సభ్యులు శివ ప్రసాద్, మాజీ సర్పంచ్ రామాంజినేయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.





# తాను మంత్రిగా ఉన్నప్పుడే అన్న క్యాంటీన్లకు తొలి అడుగు పడింది



- రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో అన్న క్యాంటీన్‌కు భూమి పూజ
- 3నెలల్లో నిర్మాణం పూర్తి చేసి..3పూటలా భోజనం అందిస్తామన్న పరిటాల సునీత
- పేదల నోటి ముద్ద లాగిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి
- మాట ఇచ్చిన ప్రకారం అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నామన్న సునీత

**రాప్తాడు, జూలై 4, మనంన్యూస్:** రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు తొలి అడుగు పడింది. ఎమ్మెల్యే పరిటాల సునీత రాప్తాడులోని పాత హాస్పిటల్ సమీపంలో అన్న క్యాంటీన్ కు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. క్యాంటీన్ కు భూమి పూజ చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలో తాను పౌరసరఫరాలశాఖ మంత్రిగా ఉన్నప్పుడే రాష్ట్రంలో అన్న క్యాంటీన్లకు తొలి అడుగు పడిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు అప్పట్లో ఛత్తీస్ ఘడ్, చెన్నై ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్యాంటీన్లను పరిశీలించామన్నారు. ఛత్తీస్ ఘడ్ లో క్యాంటీన్ల కంటే చెన్నై ప్రాంతంలో ఏర్పాటు చేసిన అమ్మ క్యాంటీన్లు ఎంతో బాగున్నాయన్నారు. అక్కడ భోజనం రుచితో పాటు, పూర్తి పరిశుభ్రమైన వాతావరణంలో క్యాంటీన్లు ఉండేవన్నారు. తాము అందించిన రిపోర్ట్ ప్రకారం రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్న క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. అయితే జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడ చంద్రబాబుకి మంచి పేరు వస్తుందోనన్న దురాలోచనతో క్యాంటీన్లను మూసివేయించార న్నారు. పేదివాడి నోటి వద్ద ముద్ద లాగిన దుర్మార్గుడు జగన్ అని మండిపడ్డారు. కానీ మేము వచ్చాక అన్న క్యాంటీన్లను పునఃప్రారంభిస్తామని హామీ ఇచ్చామని.. ఇచ్చిన మాట ప్రకారం క్యాంటీన్లను అందుబాటులోకితీసుకొచ్చామన్నారు. ఇందులో భాగంగా కొత్తగారాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరిన వెంటనే మంజూరు చేశారన్నారు. ఇక్కడ జాతీయ రహదారికి ఆనుకుని అందరికీ కనిపించేలా క్యాంటీన్ ఏర్పాటు చేస్తు న్నట్టు చెప్పారు. రాప్తాడుకు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు, కూలీలతో పాటు జాతీయ రహదారి మీదుగా వెళ్లే వారికి కూడా ఇది ఉపయోగపడుతుందన్నారు. ప్రతి రోజు ఒక పూటకు 3వందల మందికి పైగా, 5రూపాయలకేఉదయంటిఫిన్,మధ్యాహ్నం భోజనం అందిస్తామన్నారు. ఎవరైనా తమ పుట్టిన రోజులు, పెళ్లి రోజులు ఇతర శుభకార్యాల సమయంలో ఇక్కడ భోజనం పెట్టిస్తే బాగుంటుందన్నారు. ఇందుకు దాతలు ముందుకు రావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మూడు నెలల్లోపు అన్న క్యాంటీన్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని.. అయితే రెండు నెలల్లోపే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు...



# బదిలీపై వెళుతున్న సచివాలయ ఉద్యోగులకు ఘనంగా సన్మానం



**గోరంట్ల జూలై 4 మనంన్యూస్ :** గోరంట మండలం మల్లాపల్లి సచివాలయంలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న సచివాలయ ఉద్యోగులను స్థానిక వైసిపి నాయకులు మాజీ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి,సర్పంచ్ శివానంద ఆధ్వర్యంలో స్థానిక వైసీపీ నాయకులు పూలమాలలతో సత్కరించి శాలువులతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటుచేసి సచివాలయం సిబ్బంది వాలం టీర్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నిటిని లబ్ధిదారుల ఇంటి ముంగిటికే అందించిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని, ప్రస్తుత ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలంటూ ఎన్నికల సమయంలో ప్రగల్బాలు పలికితీరా ఇప్పుడు అవి అమలు చేయకుండా ఏవేవో సాకులు చెప్పి అప్పుడు వేస్తాం ఇప్పుడు వేస్తామని కాలం వెళ్లబుచ్చుతున్నారని వారు విమర్శించారు. కరోనా క్లిష్ట పరిస్థితి సమయంలో సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు చేసిన సేవలు అమోఘమైనవని వారు కొనియాడారు. ఈ కార్యక్ర మంలో పాటూరీ లక్ష్మిరెడ్డి, పంచాయతీ కన్వీనర్ మల్లికార్జున,ఎంపీటీసీ మాబుసాబ్, ఉప సర్పంచ్ శ్రీరాములు,సత్యమయ్య, శివ శంకర్ రెడ్డి, బీకిలి చంద్ర, శిద్దారెడ్డి, వాసుదేవ్ రెడ్డి,రాజగోపాల్, ఆదినారాయణరెడ్డి, ఆదిమూర్తి రెడ్డి,జయప్ప, నాగిరెడ్డి,సోము శేఖర్ రెడ్డి,శ్రీకాంత్,నరేష్ ఓబుల్ రెడ్డి, నరసింహప్ప, ఆటో నరసింహ,మల్లి సూరి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**సోమందేపల్లి టౌన్ జూలై 4 మనం న్యూస్ :** మండల పరిధిలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న పలువురు ఉపాధ్యాయులు ఇటీవల కొందరు ప్రమోషన్లపై,మరికొందరు బదిలీపై వెళ్లిన సందర్భంగా స్థానిక ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీతలలో జవాజి నాగరాజు సెకండరీ గ్రేడ్ టీచర్ నుండి స్కూల్ అసిస్టెంట్ సోషల్ టీచర్‌గా చాలకురు జిల్లా పరిషత్ హై స్కూల్ కు ప్రమోషన్ పై వెళ్లడం జరిగింది. అదేవిధంగా మరికొందరు ఉపాధ్యాయులు బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లిన వారిలో ఎన్. శ్రీనివాసులు సెకండరీ గ్రేడ్ టీచర్ గా, ఎస్సీ కాలనీ సోమందేపల్లికి వెళ్లడం జరిగింది. మరియు ఉపాధ్యాయులు ప్రభావతి, తభ సం లు సెకండ్ రి గ్రేడ్ ఉపాధ్యాయులుగా పెనుగొండ మండలానికి బదిలీపై వెళ్లారు. పై తెలిపిన ముగ్గురు ఎనిమిది సంవత్సరాల పాటు సోమందేపల్లిలో పనిచేయడం జరిగింది. ఈ సందర్భంగా పై నలుగురిని మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాల, ఉర్దూ పాఠశాలల హెచ్ఎంలు ఆర్ లక్ష్మీబాయి, మస్తాన్ ఉపాధ్యాయ బృందం శాలువాలు, మోమెంటులు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. పాఠశాలల పట్ల వారికున్న నిబద్ధత, విద్యాబోధనలో వారు అనుసరించే విధానాలు, విద్యార్థుల పట్ల వారికున్న సహృదయత,పాఠశాలఅభివృద్ధిలోవారుచూపే చొరవను వెనోళ్ల కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న వారిలో జయంతి భాయ్, ధనలక్ష్మి, శాంతమ్మ, జలజాక్షి, గోవిందప్ప, నరసింహారావు, గులాబీ, సఫీరా, తదితరులు ఉన్నారు.

# సూపరిపాలనలో తొలి అడుగు

## మూడవ వార్డులో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం



**హిందూపురం జూలై 4 మనంన్యూస్ :** స్థానిక శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు సూపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికితెలుగుదేశం కార్యక్రమం మూడవ వార్డులో శుక్రవారం ఘనంగా టీడిపినాయకులుకార్యకర్తలుఅభిమానులు నిర్వచించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత సలహాదారులు శ్రీనివాస రావు, మాజీ మునిసిపల్ చైర్మన్ జెవి అనిల్ కుమార్, కురుబ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరిమళ, కౌన్సిలర్ నాగేంద్రమ్మ,టౌన్‌ప్రెసిడెంట్‌వెంకటేశ్, రమణ, శ్రీదర్. తదిరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి : వైఎస్ఆర్సిపి డిమాండ్



**మడకశిర,జులై 04,మనంన్యూస్:** మడకశిర నియోజకవర్గం లోని రైతులు అత్యధికంగా విత్తన పత్తి పంట సాగుచేసిన బాధిత రైతులకు తగిన న్యాయం చేసి వెంటనే ఆదుకోవాలని కోరుతూ శుక్రవారం వైసీపీ ఆధ్వర్యంలో రైతులతో కలసి స్థానిక వ్యవసాయ శాఖ ఉప సంచాలకులకు వినతి పత్రం అందజేసి వారు డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగా రెడ్డి మాట్లాడుతూ పలు కంపెనీలు నియోజకవర్గంలో విత్తన పత్తి పంట సాగుచేసిన రైతులకు వారు విత్తనాలు సరఫరా చేసేటప్పుడు రైతులను బ్రతిమాలి పత్తి విత్తనాలు ఇవ్వడం జరిగిందన్నారు. దింతో రైతులు అత్యధికంగా విత్తనపత్తి(క్రాస్)పంట సాగుచేసారన్నారు. ప్రస్తుతం పత్తి పంట క్రాస్ మొదలైందన్నారు. ఇదిలా ఉండగా రైతులతో బలవంతంగా పత్తి పంట సాగుచేయించిన రైతులకు పలు కంపెనీలు మోసం చేసే దిశగా అడుగులు వేస్తున్నారని సమాచారం తెల్సిందన్నారు. విత్తన పత్తి సాగుచేసిన రైతులతో తాము 2క్వింటాళ్లు మాత్రమే విత్తనాలు కొనుగోలు చేస్తామని పలు కంపెనీలు హుకుం జారీ చేసారని వారు తెలిపారు. విత్తన పత్తి మొత్తం కొనుగోలు చేస్తామని రైతులకు చెప్పిన కంపెనీలు కేవలం ఎకరాకు రెండు నుండి రెండున్నర క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని తెలియజేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. కావున ప్రభుత్వం వెంటనే ఈ విషయం పట్ల జోక్యం చేసుకొని బాధిత రైరులకు తగిన న్యాయం చేస్తూ ఆదుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఇదే విషయమై వైసీపీ శ్రేణులు మడకశిరలో వ్యవసాయ శాఖ సహా సంచాలకులు,మండల తాసిల్దార్ లకు వినతిపత్రం అందజేశారు. వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వక్కలిగా అనుబంధ విభాగం అధ్యక్షులు జి.రంగే గౌడ్, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు గంగాధర్ గౌడ్, యువజన విభాగ అధ్యక్షుడు శేషాద్రి, పత్తి రైతు నాయకులు జిల్లెడు గుంట మనోహర్ రెడ్డి, అక్కంపల్లి నాగభూషణ్ రెడ్డి, సంకరగల్లు ఎంపీటీసీ నాగేంద్ర, సీనియర్ నాయకులు సంకరగల్లు నాగేంద్ర తదితరులు రైతులు కలసి వ్యవసాయ శాఖ ఎ డి ఎ,తహసీల్దార్ లకు మెమోరాండం అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు ఐదువేల ఎకరాలలో విత్తన పత్తిని రైతులు సాగు చేస్తున్నారు,ప్రస్తుతం కంపెనీలు వ్యవహరిస్తున్నా వైఖరి వలన రైతులు 200 కోట్ల రూపాయలు నష్టపోతున్నారని, రైతులకు పెట్టుబడే పంట పూర్తి అయ్యే సమయానికి దాదాపు 100 కోట్ల రూపాయలు అవుతుందన్నారు కూలీల కూడా మెరుగైన కూలీతో 20 లక్షల పని దినాలు లభిస్తాయని వారికి కూడా ఇబ్బంది ఎదురవుతున్నదన్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధిత కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపి రైతుల పండించిన మొత్తం ఉత్పత్తిని కొనుగోలు చేయించాలనివారుకోరారు. గతంలో వలె పెట్టుబడికి సహాయం అందించాలని వారు డిమాండ్ చేశారు. కంపెనీలను అంగీకరించే చర్యలు తీసుకోని పక్షంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా నియోజకవర్గంలో ఉత్పత్తి అయ్యే విత్తనాలను కొనుగోలు చేసి రైతుల ఆదుకోవాలని వారు డిమాండ్ చేసారు. ఈ విషయమై ఇప్పటికే రైతులు తీవ్ర ఆందోళనతో ఉన్నారని కొంతమంది రైతులు పంటలు కూడా తొలగిస్తున్నారని వారు అధికారులకు వివరించారు. పత్తి రైతుల విషయాన్నిఅధికారులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వివరించాలన్నారు. ప్రభుత్వం గత సంవత్సరం తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్న కరువు మండలాలుగా ప్రకటించకుండా ఉదాసీన వైఖరి ప్రదర్శించిందని ఈ విషయంలో ఉదాసీన వైఖరి వీడి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వంను డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు,రైతులు పాల్గొన్నారు.

# యస్ డబ్ల్యూపీసి షెడ్డును పరిశీలించిన జడ్పీ సీఈఓ శివశంకర్

**శెట్టూరు జులై 04 మనంన్యూస్ :** మండల పరిధిలోనియాటకల్లు గ్రామంలోగల ఎస్డబ్ల్యుపిసి షెడ్డు, మంగంపల్లి గ్రామంలోని వీధులను తనిఖీ చేసినారు ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ మీ గ్రామం నందు డోర్ టు డోర్ చెత్తసేకరణ జరుగుచున్నదా లేదా అనే విషయము ఆరా తీశారు సదరు విషయమై గ్రామస్తులు వారం రోజులు లేదా 15 రోజులకు ఒక రోజు మాత్రమే చెత్త సేకరణ రిక్షాలు వచ్చుచున్నావని తెలిపినారు సదరు విషయమై పంచాయతీ కార్యదర్శి రుద్రన్నవారికి సీఈఓ జిల్లా పరిషత్ అనంతపురం వారు మందలించి ఉన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శివశంకర్ ఎంపీడీవో జిలాన్ భాష పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ జర్నలిస్టు సిద్దేశ్ కుమార్‌కు ఘన సన్మానం

– ప్రముఖ వాస్తు పండిత్ చందకచర్ల ధనుంజయస్వామి



**మడకశిర,జులై 04,మనంన్యూస్:** అమరాపురం మండలం,తమ్మడేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కె.సిద్దేశ్ కుమార్ ఘన సన్మానం చేసినట్లు భూమానందశ్రమం వ్యవస్థాపకులు,ప్రముఖ వాస్తు పండిత్ చందకచర్ల ధనుంజయ స్వామి తెలిపారు.ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ మడకశిర పట్టణం సమీపంలోని పెనుకొండ రోడ్డులో గల భూమానందశ్రమం ఆశ్రమంనకు శుక్రవారం విచ్చేసిన సీనియర్ జర్నలిస్టు సిద్దేశ్ కుమార్ కు శాలువాకప్పి,పూలమాల వేసి ఘనంగా సత్కరించడం జరిగిందన్నారు.పూలు,పండ్లు,ప్రసాదం అందించి ఆశీర్వదించడం జరిగిందన్నారు.పాత్రికేయ రంగంలో గత 30 సంవత్సరాలుగా సిద్దేశ్ కుమార్ అందిస్తున్న వివిధ సేవలను స్వామీజీ కొనియాడారు.ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయుడు సిద్దేశ్ ఆశ్రమంలో ప్రత్యేక పూజలు జరిపించి,మహా మంగళ హారతి,తీర్థప్రసాదం స్వీకరించారు.నిత్యాన్నదానం కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం బుజించారు.ఈ కార్యక్రమంలో స్వామి శిష్య బృందం రవి చంద్ర,రామాంజినేయులు,వివిధ ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు, ఉచిత వాస్తు సలహాలకు విచ్చేసిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# అమరాపురంలో ఘనంగా మన్యంవీరుడు అల్లూరి సీతారామ రాజు జయంతి

– ఎంపీడీఓ రామారావు



**అమరాపురం,జులై 04,మనంన్యూస్:** మండలకేంద్రమైన అమరాపురం మండల పరిషత్ కార్యాలంలోని సమావేశ భవనం నందు శుక్రవారం మన్యం వీరుడు,స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించినట్లు ఎంపీడీఓ డి.రామారావు తెలిపారు.అల్లూరి చిత్రపటానికి పూలమాలవేయి,ప్రత్యేక పూజలు జరిపి ఎంపీడీఓతో పాటు కార్యలయ సిబ్బంది ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మన్యం ప్రజల కష్టాలను తీర్చేందుకు ఆయుధాలు చేపట్టి బ్రిటిష్ వారిని గడగడ లాడించిన విప్లవ వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, అగ్గిపిడుగు అల్లూరి సీతారామ రాజు సేవలను అయన కొనియాడారు.అల్లూరి స్ఫూర్తితో మనమందరం ప్రజాసేవకు అంకితమవుదామని ఎంపీడీఓ రామారావు కోరారు.ఈ కార్యక్రమంలో ఏఓ ఆరాధ్య,ఇంచార్జి ఇఓఆర్డీ సుధాకర్,పంచాయతీ కార్యదర్శులు,ఉపాధిహామీ పథకం అధికారులు సిబ్బంది,కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కౌలు రైతు కార్డుకు దరఖాస్తు చేసుకోండి

– ఎఓ తిమ్మప్ప



**మడకశిర,జులై 04,మనంన్యూస్:** మడకశిర మండలంలోని రైతులు కౌలు రైతు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాల్సిందిగామడకశిరమండల వ్యవసాయశాఖ అధికారి వడ్డే తిమ్మప్ప తెలిపా రు.శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో అయనమాట్లాడుతూకౌలు రైతు కార్డుకోసం సంబంధిత రైతులు వారివారి గ్రామ రెవెన్యూ అధికారి, రైతు సేవా కేంద్రం సిబ్బందినికలిసి ధరఖాస్తు చేసుకోవలన్నారు. కౌలు రైతు కార్డుకు 11 నెలల కాల పరిమితి మాత్రమే ఉంటుందన్నారు. కౌలు రైతుకు దరఖాస్తు చేసుకొనే వారు భూయాజమాని యొక్క ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం లేదా 1 బి, ఫోటో అలాగే కౌలు రైతు యొక్క ఆధార కార్డు, ఫోటో తెసుకొని స్థానిక వీఆర్వో మరియు విఎఎ లను సంప్రదించాలని అయన కోరారు. కౌలు రైతు కార్డు కలిగిన వారు పంట నమోదు చేసుకుంటే వారికి అన్నదాత సుఖీభవ, పంట నష్ట పరిహారం వంటి పథకాలు లబ్ది పొందవచ్చని అయన తెలిపారు. బ్యాంకుల ద్వారా ఋణ సదుపాయం కూడా ఉందని, వారికి సున్నా వడ్డీ పథకం కూడా వర్తిస్తుందన్నారు. కావున కౌలు రైతులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లబ్దిపొందాల్సిందిగా ఎఓ తిమ్మప్ప కోరారు.

# మంచి ఆహారపు అలవాట్లే పిల్లలకు ఆరోగ్యం



– ఆహారపు అలవాట్లతోనే మంచి ఆరోగ్యము లభిస్తుంది – డాక్టర్ కేశవులు



**హిందూపురం జులై 04 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం రూరల్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ వద్ద గల లోటస్ పబ్లిక్ స్కూల్ పాఠశాలలో ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ శ్రీ సత్యసాయి జిల్లా విభాగం అధ్యక్షులు డాక్టర్ కేశవులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు మంచి ఆహారపు అలవాట్లు జంక్ ఫుడ్ వల్ల అనర్థాలు అనే అంశంపై డాక్టర్ రామచంద్ర రావు తో కలిసి అవగాహన కల్పించారు, విద్యార్థులకు మంచి ఆహారం అనే అంశంపై దాదాపు 5 గంటల పాటు వివిధ మాధ్యమాల ద్వారా వివరంగా తెలియజేశారు. అఖిల భారత చిన్నపిల్లల వైద్యుల సమాఖ్య ఆద్వర్యంలో సంకల్ప్ సంపూర్ణ స్వాస్థ్య బడిపిల్లల ఆరోగ్య అవగాహన శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు.ఇది శ్రీసత్య సాయి జిల్లా చిన్నపిల్లలవైద్యులసమాఖ్యవారి26వకార్యక్రమమనిడాక్టర్ కేశవులు చెప్పారు. స్థానిక సీనియర్ చిన్నపిల్లల వైద్యులు సత్య సాయి జిల్లా చిన్నపిల్లల వైద్యుల సమాఖ్యకార్యదర్శిడారామచంద్ర రావు, పాఠశాల ఉపాధ్యాయులు ముఖ్యముగా పాఠశాలయాజమాన్యంనీలకంఠరెడ్డి,ప్రజీత్‌రెడ్డి,ప్రిన్సిపాల్ సూర్యనారాయణకు సంకల్ప్‌సంపూర్ణస్వాస్థ్య ప్రోగ్రాం కోఆర్డినేటర్ ,విశ్రాంత హిందూపూర్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ ,శ్రీ సత్యసాయి జిల్లా చిన్న పిల్లల వైద్యులసమాఖ్యఅధ్యక్షులుడాకే.కేశవులు,డైరెక్టర్‌ప్రజిత్‌రెడ్డి,ప్రిన్సిపల్ సూర్యనారాయణ, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలి

– డ్రైవర్ల సమస్యలు పరిష్కరానికి కృషి – ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర,జులై 04,మనంన్యూస్:** ఆటో డ్రైవర్లు బాధ్యతగా వ్యవహారిస్తూ ప్రజల సేవలో భాగ్యస్వాములు కావాల్సిందిగా ఎమ్మెల్యే,టీటీడీ పాలక మండలి సభ్యులు ఎంఎస్ రాజు తెలిపారు.మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,అర్బన్ సీఐ ఎస్.నగేష్ బాబు,రూరల్ సీఐ రాజ్ శేఖర్ లతో కలసి మడకశిర పట్టణంలో శుక్రవారం నియోజకవర్గంలోని 5మండలాలకు చెందిన ఆటో డ్రైవర్లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఆటో డ్రైవర్లకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వాటి పరిష్కరానికి సంబంధిత శాఖ అధికారులతో చర్చించి, పోలీస్ శాఖతో మాట్లాడి సమస్యలు తలెత్తకుండా పరిష్కరిస్తామని అయన తెలియజేశారు. ఆటో డ్రైవర్లు ప్రతి ఆటో మీద పోలీస్ స్టేషన్ వారు ప్రతి ఆటోకు ఇచ్చిన సీరియల్ నంబర్ను ఆటో మీద ముద్రించుకోవాలని, ఆటో ఎక్కిన ప్యాసింజర్లను జాగ్రత్తగా వారి గమ్యస్థానానికి చేరవేయాలన్నారు. అవాంఛనీయ ఘటనాలకు ఆటో డ్రైవర్లు వెళ్ళకూడదని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. నియోజకవర్గంలో ఉన్న ఆటో డ్రైవర్లు కర్ణాటక మద్యం తరలించడం, తరలించే వారిని చూసిన, పేకాట శిబిరాలను చూసిన మాకు ఎస్ఎంఎస్ చేయాలని సూచించారు.ఆటో నడిపేటప్పుడు దుసురుగా ప్రవర్తించకుండాఅజాగ్రత్తగా డ్రైవింగ్ చేయకుండా ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ఆటోకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని డ్రైవర్లు లైసెన్స్ చేయించుకోవాలని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం నేరమన్నారు. రోళ్ళ, ఆగళి , గుడిబండ, అమరాపురం, మండల కేంద్రంలో ఆటోలకు సుంకాలు వసూలు చేస్తున్న విషయంను ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీల దృష్టికి తీసుకుని రావడంతో వారు సంబంధిత అధికారులతో మాట్లాడి రేపటి నుంచి సుంకాలు లేకుండా ఆటో నడుపుకోవాలని డ్రైవర్లకు సూచించారు. ఒకవేళ ఎవరైనా సుంకాలు వసూలు చేస్తే మాకు ఫోన్ ద్వారా ఎస్ఎంఎస్ చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్లు, కౌన్సిలర్లు, పోలీస్ శాఖ అధికారులు,సిబ్బంది,ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసురావు



**చిలమత్తూరు, జులై 4, మనం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ఉంటేనే అభివృద్ధి సాధ్యమని స్థానిక ఎమ్మెలే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాస్ రావు అన్నారు. చిలమత్తూరులో శుక్రవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు (ఇంటింటికీ తెలుగుదేశం) కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే ఎంతో అభివృద్ధి చేశామన్నారు. మండల పరిధిలో విస్తృతంగా గ్రామీణ రోడ్లు వేశామన్నారు. తమ ప్రభుత్వం సంక్షేమంతోపాటు అభివృద్ధికి కూడా సమప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ నియోజక అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అంతకు ముందు టీడీపీ శ్రేణులు చిలమత్తూరులోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం చేసిన అభివృద్ధి తెలియజేశారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, పార్టీ సీనియర్ నాయకులు ఆంజినప్ప, అశ్వర్థప్ప, కొడికొండ బాలాజీ, లక్ష్మీనారాయణ యాదవ్, శ్రీదేవి, లక్ష్మి నరసప్ప, బయపరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# దళిత స్మశాన వాటికలకు సరిహద్దులు, రస్తాలు, ఏర్పాటు చేయాలి

మండల తహాశీల్దార్ కి డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ కమిటీ సభ్యులు బండారు కుళ్లాయప్ప వినతి

**గార్లదిన్నె జులై 4 మనం న్యూస్ :** మండలములోని 18 గ్రామ పంచాయితీలు పరిధిలోని ఎస్సీ కాలనీలకి సంబంధించిన స్మశాన వాటికలకు సరిహద్దులు మరియు స్మశానలకు వెళ్లే రస్తాలు ఏర్పాటు చేయాలని మండల తహాసిల్దారు బండారు ఈరమ్మకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ కమిటీ సభ్యులు కుల్లాయప్ప తాసిల్దార్‌తో మాట్లడుతూ ప్రస్తుతం భూమి విలువలు పెరగడం తో కొంత మంది భూ కబ్జాదారులు గ్రామాలలో స్మశాన వాటికలు వదలకుండా వాటిని ఆక్రమించుకుంటు



న్నారు, మా దృష్టికి వచ్చిన కొన్ని గ్రామాలు గార్లదిన్నె,ముంటిమడుగు,బూదేడు, తలగాసపల్లి, గ్రామాలలో స్మశాన వాటికలు హద్దులు, రస్తాలు, ఇబ్బందికరంగా ఉన్నాయి, స్మశానవాటికలు లేని గ్రామాలలో ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని, ఉన్న స్మశానాలకు సరిహద్దులు ,రస్తాలు ,ఏర్పాటు చేయాలని విన్నవించడం జరిగింది. పై విషయంపై తహసిల్దార్‌ఈరమ్మస్పందిస్తూఏ గ్రామాల్లో స్మశాన వాటికలు ఇబ్బందికరంగా ఉన్నాయో వాటికి రస్తాలు ఏర్పాటు చేసి, సరిహద్దులు, గుర్తించి స్మశానాలు ఆక్రమణకు గురికాకుండా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు కొట్టాల రామాంజనేయులు, మండల దళిత నాయకులు బుదేడు రామాంజనేయులు, కనుమపల్లి నాగేంద్ర, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాలుగు థియేటర్ల స్వర్ణోత్సవం

■ అనంతపురంలోని గౌరి, గంగ, గాయత్రి, గౌతమి థియేటర్లకు 50 ఏళ్లు ■ కుటుంబసభ్యుల సమక్షంలో అంబరాన్నంటిన సంబరాలు



**అనంతపురం, జూలై 4, మనం న్యూస్ :** ఇప్పటి రోజుల్లో ఒక్క సింగిల్ స్క్రీన్ థియేటర్ నడిపించడమే చాలా కష్టం అవుతోంది. అయితే అన్నీ మల్టీప్లెక్సులకు ఇచ్చేయడం, లేదా కొన్నింటిని కళ్యాణమండపాలగా మార్చేయడం తప్పనిసరిగా మారుతోంది. అలాంటి తరుణంలో కూడా ఎన్ని కష్టాలు ఎదురైనా తట్టుకుని, సినీ కళామతల్లికి సేవచేయడమే లక్ష్యంగా కొనసాగుతున్న అనంతపురంలోని గౌరి, గంగ, గాయత్రి, గౌతమి థియేటర్లు ఇప్పటికి 50 ఏళ్లు పూర్తిచేసుకున్నాయి. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల సమక్షంలో థియేటర్ల ఆవరణలో కేక్ కట్ చేసి, సంబరాలు చేసుకున్నారు. ఈ నాలుగు థియేటర్లను స్థాపించి ఇప్పటికి అర్ధ శతాబ్దం గడిచింది. నాటి నుంచి నేటి వరకు పట్టణవాసుల ఆదరాభిమానాలతో ఈ థియేటర్లన్నీ విజయవంతంగా నడుస్తున్నాయని వీటి వ్యవస్థాపకులు ఎస్. వెంకట నారాయణ రెడ్డి, ఎస్. ఒన్నూరు రెడ్డి, ఎస్. చిన్న వెంకటరెడ్డి, ఎస్. సీతారామిరెడ్డి, ఎస్. రామచంద్రారెడ్డి, ఎస్. రామకృష్ణారెడ్డి తెలిపారు. ముందుగా తమ తండ్రి సానె పెద్ద వీరారెడ్డి 1971లో ఈ భూమిని కొనడంతో ఆపటు గౌరీ సినీ కాంప్లెక్స్ నిర్మాణానికి కూడా ఆర్థికంగా సహకరించారని అన్నదమ్ములు ఆరుగురు చెప్పారు. తమ థియేటర్లు 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వారు మాట్లాడుతూ.. "1975 జూలై 4వ తేదీన 980 సీట్ల సామర్థ్యం, 70 ఎంఎం స్క్రీన్, విభిన్నమైన ర్యాంప్ నిర్మాణంతో గౌరీ థియేటర్ ప్రారంభమైంది. 590 సీట్ల సామర్థ్యంతో ఉన్న గంగా థియేటర్‌ను 1981 జూలై 16న ప్రారంభించారు. 700 సీట్ల సామర్థ్యం ఉన్న గాయత్రి థియేటర్‌ను 1987 డిసెంబర్ 25న, 313 సీట్ల సామర్థ్యం ఉన్న గౌతమి థియేటర్‌ను 1997 మే 2న ప్రారంభించాం. ఇప్పుడు ఈ నాలుగు థియేటర్లు కేవలం అనంతపురం పట్టణంలోనే కాక రాయలసీమ వాసులందరికీ సుపరిచితం. ఇవి వినోద రంగంలో సరికొత్త ప్రమాణాలను స్థాపించాయి. ఎప్పటికప్పుడు చిత్ర ప్రదర్శన రంగంలో వస్తున్న ఆధునిక మార్పులన్నింటికీ ఈ థియేటర్లలో స్థానం కల్పించాం. దాంతో ఇది సినీ




వీక్షణ అనుభవాన్ని ఎప్పటికప్పుడు మారుస్తూ ఉంది. ఎత్తులో ఉండి చూసేందుకు వీలుగా బాల్కనీ సీటింగ్, తర్వాత పెద్ద సినిమాలు సుఖంగా చూసేందుకు పుష్ బ్యాక్ సీట్లు, డీటీఎస్ డాల్బీ సౌండ్ సిస్టమ్‌తో అత్యాధునిక శబ్ద నాణ్యత అందించాం. రాయలసీమ ఎండలతో ప్రేక్షకులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఎయిర్ కూలింగ్ సిస్టంలనుకూడాప్రవేశపెట్టాం.ఇకఇక్కడి క్యాంటీన్ల లోసినిమాఅనుభవాన్ని ఏమాత్రం మిస్ కాకుండానే మంచితాజా ఆహార పదార్థాలు అందుబాటు ధరల్లో పెట్టాం. ఇప్పటి వరకు ఈ థియేటర్లలో దాదాపు 250 సినిమాలు వంద రోజుల చొప్పున ఆడాయి. ఇలా రాయలసీమ వాసులందరికీ వినోదాన్ని పంచుతూ ఎప్పటికప్పుడు సరికొత్త సినీ వీక్షణ అనుభవాన్ని వారికి అందిస్తూ వారి ఆదరాభిమానాలతో మరో 50 ఏళ్లు కూడా ఇలాగే గడవాలని కోరుకుంటున్నాం" అని అన్నదమ్ములు తెలిపారు.

## మొహరం పండుగను ప్రశాంతంగా జరుపుకోండి

ఎస్సై సాగర్ -శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు



**గార్లదిన్నె జూలై 4 మనంన్యూస్ :** మొహరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, ఎస్సై సాగర్ శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలుంటా యన్నారు. అందరూ సోదరభావంతో మెలగాలి. కుళ్లాయి స్వామి వచ్చే భక్తులు మీ దగ్గర డబ్బులు నగలు జాగ్రత్తగా చూసుకోవాలని కోరడమైనది, గూగూడు గ్రామానికి వచ్చే కుళ్లాయి స్వామి భక్తుల రద్దీ ఎక్కువ ఉండటం వల్ల మీ వెంట వచ్చే పిల్లలు , పెద్దవారు జాగ్రత్తగా చూసుకోవాలని కోరుతున్నాను .మీకు ఎవరైనా అనుమా నితులు కనిపిస్తే పక్కనున్న మా పోలీస్ బృందానికి తెలియజేయండి. గ్రామ పెద్దలు, చిన్న, పెద్ద తేడా లేకుండా ఉత్తేజభరితంగా జరుపుకునే ఈ వేడుకలలో అల్లర్లకు తావుండరాదన్నారు అందరూ సోదరభావంతో మెలగాలని సూచించారు. మండలాల్లో మొహరం పండుగ వేడుకలు ప్రశాంత వాతావరణంలో ముగిసే విధంగా సహకరించాలని ఎస్ఐ సాగర్ కోరారు.చట్ట విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# డాక్టర్ ల్యాండ్స్ సంబంధించిన ప్రతిపాదనలు పంపండి

■ నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్, 22ఏ సమస్యల పరిష్కారానికి చర్యలు ■ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, కలెక్టరేట్ జూలై 04 మనం న్యూస్ :** నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్, 22 ఏ సమస్యల పరిష్కార దిశగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం సాయంత్రం జిల్లాస్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ, డిఎల్ఎ/ డిఎల్ఎస్సి సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్ ని, 22ఏ భూములను తొలగించేందుకు, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వస్తున్న అర్జీలకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతివారం ఒక మండలం నుంచి ఒక డాటెడ్ ల్యాండ్స్, ఒక 22ఏ కేసులకు సంబంధించి ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఈ సమావేశంలో 22ఏకు సంబంధించి 19 క్లైమ్స్ ని విచారించడం జరగగా, అందులో 4 ఆమోదించగా, 13 తిరస్క



రించగా, 2 దరఖాస్తులను పునః పరిశీలించాలన్నారు. డాటెడ్ ల్యాండ్స్ కి సంబంధించి1క్లెయిమ్స్‌నివిచారించడంజరగగా,అకేసుని పునః పరిశీలించాలన్నారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్‌రియాజుద్దీన్, ఆయా మండలాల తహసీల్దార్లు, పాల్గొన్నారు.

## 6న ప్రపంచ గ్రామీణాభివృద్ధి దినోత్సవంను జయప్రదం చేయండి

– ఎంపీడీఓ డాక్టర్ కేశవరెడ్డి తహసీల్దార్ శ్రీధర్‌లు



**గుడిబండ,జూలై 04,మనంన్యూస్:** ఇదేనెల 6న ఆదివారం ప్రపంచ గ్రామీణాభివృద్ధి దినోత్సవంను విజయవంతం చేయాల్సిందిగా ఎంపీడీఓ డాక్టర్ పి.కేశవరెడ్డి, తహసీల్దార్ శ్రీధర్ లు తెలిపారు.స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోశుక్రవారంమండలంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బందిలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆదేశాలమేరకు మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో కార్యదర్శులు సర్పంచ్, ఎంపీటీసీ,తదితర ప్రజా ప్రతినిధులు,సచివాలయసిబ్బంది,గ్రామస్తులతోకలసిఘనంగా నిర్వహించాలన్నారు.ఈకార్యక్రమంలో ఇఓఆర్డి నాగరాజు నాయక్, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు,అన్ని శాఖలకు చెందిన అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# భాష్యం పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమం




వనాలు పెంచుదాం ప్రకృతిని కాపాడుదాం - ప్రిన్సిపల్ అశోక్ కుమార్

**హిందూపురం జూలై 04 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలోని భాష్యం పాఠశాల ప్రాంగణంలో వన మహో త్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించబడింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పలు రకాల మొక్కలను నాటి, "పచ్చదనం – భవిష్యత్తుకి పునాది" అనే నినాదంతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైతన్య గంగిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణం మనందరి బాధ్యత అని, చిన్న వయసులోనే పిల్లల్లో ప్రకృతిపై ప్రేమ పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చెట్ల వల్ల లభించే లాభాలు, వాటి వలన భవిష్యత్తు తరాలకు కలిగే మేలును వివరించారు.స్కూల్ ప్రిన్సిపల్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ వన మహోత్సవం ద్వారా విద్యార్థుల్లో ప్రకృతి పచ్చదనం పట్ల అవగాహన పెరిగిందని, ప్రతి సంవత్సరం ఇలా మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో ఆనందంతో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలు బలోపేతానికి అవలంభించాల్సిన విధివిధానాలతో సూచనలు చేసిన మునిసిపల్ చైర్ పర్సన్

**హిందూపురం జూలై 04 మనంన్యూస్ :** హర్యానా రాష్ట్రంలోని గుర్గావ్ నందు రెండు రోజుల చైర్ పర్సన్ ల జాతీయ సదస్సులో భాగంగా సదస్సులో హిందూపురం మున్సిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండు రోజులు పాటు వివిధ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు సాధించిన ప్రగతిపై అవగాహన కల్పించారు. పలు అంశాలపై చర్చలు జరిపారు. స్థానిక సంస్థలు తక్కువ ఆదాయ వనరులు కలిగి ఉంటాయని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అండగా నిలిచి, నిధులు కేటాయించడంతో పాటు స్థానిక సంస్థలను బలోపేతం కావడానికి పెద్ద చర్యలు చేపట్టాలని, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యానికి ఇంజన్ లాంటివారని మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ తెలియజేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా మునిసిపల్ చైర్ పర్సన్ లు హర్యానా గవర్నర్ దత్తాత్రేయని ప్రత్యేకంగా మాట్లాడడం జరిగినది.



# కొంకల్లు గ్రామంలో డెంగ్యూ నివారణకు చర్యలు : ఎంపీడీఓ కేశవ రెడ్డి

**గుడిబండ, జూలై 4, మనంన్యూస్ :** గుడిబండ మండలంలో డెంగ్యూ నివారణకు చర్యలు చేపట్టినట్లు ఎంపీడీఓ డాక్టర్ పి.కేశవ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కొంకల్లు గ్రామంలో డెంగ్యూ వ్యాధి ప్రబలి ఒక వృద్ధుడు మృతి చెందిన విషయం తెల్సిందేనన్నారు. ఈ నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తమై వైద్య శిబిరంను ఏర్పాటు చేసి గ్రామంలో వ్యాధి ప్రబలకుండా జ్వరంతో బాధపడుతున్న వారికి చికిత్స అందించే విదంగా జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆయన పలు



సూచనలు, సలహాలు నిచ్చారు.కొంకల్లు గ్రామంలో ఎంపీడీవో కేశవరెడ్డి,ఇఓఆర్‌డి నాగరాజు నాయక్, స్థానిక సర్పంచ్ కవిత ఓబన్న, సిబ్బంది తదితరులు పర్యటించారు. పారిశుద్ధ్య కార్యక్రమా లను వారు పరిశీలించారు. గ్రామంలో పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగాఉండేవిధంగా చర్యలు తీసు కోవాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి ఆయన సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు గ్రామం లో ఉన్న నీటి తొట్టెలను, మురికి కాలువలను శుభ్రం చేసి దోమలు ప్రబలకుండా ఫాగింగ్ నిర్వహించి గ్రామంలో ఉన్న చెత్తాచెదారంను తొలగిం చాల్సిందిగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గుడిబండ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి, ఇంచార్జి గ్రామకార్యదర్శిరెడ్డిప్రకాష్,సచివాలయ సిబ్బంది, పారి శుధ్య కార్మికులు,ప్రజలు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలి

- షరతులు లేకుండా తల్లికి వందన పథకాన్ని అందరికీ అమలు చేయాలి
- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలి
- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్



**అనంతపురం జూలై 4 మనంన్యూస్ :** పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వ ర్యంలో గుంతకల్లు పట్టణంలోని అజంతా సర్కిల్ నందు శుక్రవారం ధర్నా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్, పిడిఎస్ యు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 4200 కోట్లు వెంటనే విడు దల చేయాలని ఉన్నత చదువులు చదువుకోవడానికి అడ్డుగా ఉన్నటువంటి జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతా ఉంది. గత సంవత్సరం నుంచి ఈ సంవత్సరం వరకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉండడం వల్ల బీటెక్ కళాశాలలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బీటెక్ కంప్లీట్ అయినటువంటి విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఫీజు నెంబర్స్ మెంట్ బకాయిలు ప్రభుత్వం నుంచి రానందున ఆ ఫీజు మీరు చెల్లించాలని విద్యార్థులను కాలేజీ యాజమాన్యం తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం జరిగింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో 2400 కోట్ల మేర ఫీజు నెంబర్స్మెంట్ బకాయిలు ప్రవేశపెట్టిన, ఇంతవరకు కళాశాల ఖాతాలో పడకపోవడం వల్ల రాబోయే రోజుల్లో ఎంసెట్, డిగ్రీ , పీజీ కౌన్సిలింగ్ లు ఉన్న నేపథ్యంలో విద్యార్థులపై చదువులు చదవాల లేదా అనే సందిగ్ధంలోఉన్న పరిస్థితి ఈ పరిస్థితిపై ఆరా తీసి కనీసం కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బకాయిలపై స్పష్టతనివ్వాలి. అలాగేజీవోనెంబర్ 77ను రద్దు చేయాలని కోరడం జరుగుతోంది .రాష్ట్రవ్యాప్తంగా 40 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు సరిగా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం నాడు నేడు కింద చేసిన పనులు నిలిచిపోవడం, తరగతి గదులు, సరైన బాత్రూం, మినరల్ వాటర్ సదుపాయాలు పోవడం వలన తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. అలాగే తల్లికి వందనం పథకాన్ని 15 వేల రూపాయలు ప్రతి తల్లికి అందజేస్తామని చెప్పి ఇంట్లో ఎంతమంది చదివితే అంతమందికి ఈ పథకాన్ని అమలు చేస్తామని చెప్పి ఈరోజు షరతుల పేరుతో అనేక మందికి తల్లికి వందనం అమలు చేయని పరిస్థితి మీరు చెప్పిన విధంగానే 13000 కాకుండా 15వేల రూపాయలు ఇవ్వాలని, కోరడం జరుగుతా ఉంది.ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులు మెడికల్ విద్య చదువుకోడానికి అడ్డుగా ఉన్న 107 108 జీవోను రద్దు చేయాలని రాష్ట్రంలో 17 నూతన వైద్య కళాశాలలో 80 శాతం పూర్తి అయ్యి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి వాటిని పి4 విధానం తెచ్చి 66 సంవత్సరాలు కార్పొరేట్ ప్రైవేట్ వ్యక్తులకి లీజుకి ఇవ్వాలని నిర్ణయించుకొని 1800 మెడికల్ సీట్లను రద్దు చేయాలని కూటమి ప్రభుత్వం జాతీయ మెడికల్ కౌన్సిల్ కి లేక రాయడం ఒక రకంగా మెడికల్ విద్యని విద్యార్థులకు దూరం చేయడమే అవుతుంది దీనిపై కూటమి ప్రభుత్వం ఆలోచించి మెడికల్ విద్యనుఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులకు చేరువ చేసేలాగా నిర్ణయం తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలలో ప్రభుత్వమే రన్ చేయాలని ,107,108 జీవోను రద్దు చేయాలనీ, అలాగే సాంఘిక సంక్షేమ హాస్టల్సలలో ప్రస్తుత ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలనిపిడిఎస్యు విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తా ఉంది. లేకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా కమిటీ సభ్యులు ఉదయ బాబు తేజ, పిడిఎస్యు గుంతకల్లు నాయకులు పాల్గొనడం జరిగిందిమహేంద్ర,భీమ ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఎస్సీ కాలనీలో రోడ్‌లో డ్రైనేజీల పరిశీలన

**అగళి,జులై 04 మనంన్యూస్ :** అగళి పంచాయతీ కేంద్రం ఎస్సీ కాలనీలోని రోడ్లను డ్రైనేజీలను నిర్మాణాలకోసంశుక్రవారం ఎంపీ డీవోరాజేంద్ర ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రంగనాథ్ పరిశీలిం చారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్,మండల కన్వీనర్ మధూడి తిప్పేస్వామి,అగలి పంచాయతీ ఎంపిటిసి రంగమ్మ తనయుడు నాగోజీ, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షుడు రమేష్, పాల్గొన్నారు



# కూటమి ప్రభుత్వం పాలనలో సుపరిపాలన ఉత్తమ పాలన

– ఎమ్మెల్యే టీటీడీ సభ్యులు ఎం ఎస్ రాజు



**మడకశిర,జులై 04,మనంన్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు సుపరి పాలన,ఉత్తమ పాలన చేస్తూన్నట్లు ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు తెలిపారు. మడకశిర నగర పంచాయతీ పరిధిలోని 1,3,8 వార్డులలో శుక్రవారం సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, తదితరులు, కౌన్సిలర్లు,పార్టీ శ్రేణులు కలసి ఇంటింటా వెళ్లి ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించిన కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన, ఉత్తమపాలన అందిస్తోందన్నారు.కూటమి ప్రభు త్వం ఏడాది కాలంలో చేసిన మంచి పనులను వివరించారు. రాష్ట్రానికి కూటమి పాలనలో జరుగుతున్న, జరగబోతున్న మంచి, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని వారు ప్రజలకు వివరింగా వివరించారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ఆరా తీశారు. ఏ సమస్య ఉన్నా వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు వెంటనే ఫోన్ చేసి ఆదేశించారు. స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలుకూడా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని, వారికి ఏ సమస్య ఉన్నా వాటిని తక్షణమే పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని సూచించారు.అంగన్వాడీ సెంటరుకు వెళ్లి, అక్కడ చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, పిల్లల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు, కాసేపు వారితోముచ్చటించారు.ఈకార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజలే దేవుళ్ళు,ప్రజల కష్టాలే నా కష్టాలు

– ఎమ్మెల్యే అమిలినేని – అధికారుల తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే

**కుందుర్పి,జూలై 04,మనం న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా, ఈ ఏడాది పాలనలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించా లని, కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు, టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడుయాదవ్‌కి శుక్రవారం, కుందుర్పి మండలం లోని రుద్రంపల్లి గ్రామంలో కనకదాస, వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి, గ్రామంలోని ప్రజల ఇండ్ల వద్దకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, పార్టీ ఇచ్చిన హామీలు, సంక్షేమ పథకాల అమలు గురుంచి ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ....ఎన్నికల ముందు ఇక్కడే మిమల్ని నాకు ఓటు వేసి గెలిపించమని అడిగా, నేడు అదే స్థలంలో ఏడాది పాలన పూర్తి చేసుకుని మీకు అందించిన సంక్షేమ పథకాలను తెలియజేసేం దుకు వస్తున్నాము. దేశం మొత్తం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐదు సంవత్సరాలలో విధ్వసం అయిన రాష్ట్రంలో ఇన్ని సంక్షేమ పథకాలు ఎలా అందిస్తున్నారని అడుగుతున్నారని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నాడు నేడు అన్నారు.ఎక్కడ చూసిన పనులు సగం చేసి వదిలేశారు. అలాంటి పాలనకు స్వస్తి పలికి మన కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు ఇచ్చారు. గత ప్రభుత్వం చేసిన అవినీతి, అనైతిక పాలనకు చేదోడుగా ఉన్న అధికారులు ప్రభుత్వం మారిందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని, అధికారులు తీరు చాలా అధ్వానంగా ఉందని తీరు మార్చుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని లేదంటే చర్యలు తీసుకుంటామని అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం గ్రామంలో పలు సమస్యలపై వచ్చిన వినతిపత్రాలను, సంబంధిత శాఖ అధికారులకు తెలిపి వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం టీడీపీ నాయకులు, మండల, టీడీపీ నాయకులు, స్థానిక ప్రజలు, అన్ని శాఖలకు సంబందించిన అధికారులు పాల్గొన్నారు.



# జీవనయానం...తప్పదీ ప్రయాణం..!



- పరిమితికి మించి కూలీల ప్రయాణం
- కూలీల ప్రాణాలు తీస్తున్న ఆటోలు
- అరికట్టాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకుంటే ఒట్టే
- కుటుంబానికి పెద్ద దిక్కు వెన్నెముక లాంటి వ్యక్తి కోల్పోతే ఆ కుటుంబ పరిస్థితి ఏంటి?
- ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించిన అధికారులు ఎక్కడా?
- ప్రాణాలు పోతే గాని అధికారులకు పట్టదా?
- డ్రైవర్ లు ఇచ్చే మామూలు మత్తులో అధికారులు
- ఇంకెన్నాళ్లు ఇలాంటి దారుణాలు.. ప్రాణాలు పోతేనే అధికారులు హడావుడి..!?
- ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలి
- పరిమితికి మించి ప్రయాణించకుండా.. ప్రాణాలు కోల్పోకుండా చూడాలి..ప్రజలు

**బొమ్మనహల్ జూలై 4 మనం న్యూస్ :** జీవనం కోసం మహిళా కూలీలు చేసే ప్రయాణం ప్రమాదకరంగాఉంటోంది.ఆటోలు, జీపులో, మహి ళా కూలీలు పరిమితికి నుంచి ప్రయాణాలు చేసే దృశ్యాలు నిత్యకృత్యమయ్యాయి.'ఉపాధి ' కోసం మహిళాకూలీలుఆటోలటాపులపైఎక్కి ప్రయాణి స్తున్నారు. లగేజీ జీపులో డబుల్ డెక్కర్ బస్సుల మాదిరి ఎక్కి పనులకు వెళ్తుండడం పరిపాటిగా మారింది. ఆటోలో యజమానులు కాసులు కక్కుర్తికి ఏడుగురు ప్రయాణించాల్సిన ఆటోలో 20 మందికి పైగా కూలీలను తరలిస్తు న్నారు. ఇలా ప్రయాణించిప్రమాదానికిగురైకూలీలు మరణించిన సంఘటనలు మండలంలో చాలా ఉన్నాయి. ఫలి తంగానేఅనేక ప్రమాదాలు జరిగాయి జరుగుతూనే ఉన్నాయి.ఈ కారణంగా ఎంతో మంది ప్రాణాలు కోల్పో యారు, వికలాం గులయ్యారు.అలాంటి సమయంలోకొన్నిరోజులు మాత్రం హడావుడి చేసే అధికా రులు ఆ తర్వాత అసలు పట్టించు కోవడం లేదు. కూలికి వెళ్లిన వ్యక్తులు క్షేమంగా ఇంటికి చేరేవరకు ఆయా కుటుంబాల్లో ఆందో ళనే. కష్ట జీవుల ప్రాణా లతో చెలగాటమాడే చర్యలు తీసుకు నేవారు కరువవడం తోఆటో వాళ్ళదే ఇష్టా రాజ్యాంగ మారి ంది. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదిం చాలనే ఉద్దేశంతో ఆటో డ్రైవర్లు పరిమితికి మించిన ప్రయా ణికులతో మితిమీరిన వేగంతో తీసుకెళుతున్నారు. బొమ్మనహల్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుటే రోజుకు పదుల సంఖ్యలో పరిమితికి మించి ఆటోల్లో , టూ వీలర్ వాహనాల్లో, జీపుల్లో ఇలా పలు వాహనాల్లో పరిమితినుంచితీసుకెళుతున్న పట్టించుకున్న దాఖ లాలులేవని ప్రజల్లో చర్చనీయాంసంగా మారింది. కూలీలను తీసుకువెళ్లే ఆటోలకుపత్రాలు లేకపోవ డం,డ్రైవర్లకుడ్రైవింగ్‌లైసెన్సులేకపోవడంతో ప్రమా దాలకుగురైనవారికిభీమాకూడావర్తించకపో వడం లేదు.అలాంటిసమయంలోవారినినమ్ము కున్నకుటు ంబాలురోడ్డునపడుతున్నాయి. కావున ఇప్పటికైనా సంబంధితఅధికారులుట్రాఫిక్ నిబంధ నలపై అవ గాహన కల్పించి, పరిమితికి మించి తరలిస్తున్న ఆటోడ్రైవర్లపై,ఆటోయజమా నులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పోలవరం - బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునేవారు సీమ ద్రోహులు

■ జగన్ అండ్ కో కు దీనిపై మాట్లాడే హక్కులేదు ■ సుపరిపాలన దిశగా తొలిఅడుగు కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ



**రాయదుర్గం జూలై 4 మనం న్యూస్ :** స్వార్థ ప్రయోజనాల కోసం సీమ భవిష్యత్తును వైసిపి ప్రభుత్వంకాలరాచిందనిప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పోలవరం - బనకచర్ల ప్రాజెక్టును ప్రశ్నించే హక్కు ఆపార్టీకి లేదని రాయ దుర్గంలోని 18వ వార్డులో శుక్రవారం జరిగిన సుపరిపా లన కు తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన స్పష్టం చేశారు. సీమ సాగునీటి హక్కులను వివాదాస్పదంచేస్తూ జాతీయ హరిత ట్రిబ్యునల్‌లో భారీ ఎత్తున పెనాల్టీ పెంచుకున్న దౌర్భాగ్యులు జగన్మోహన్ రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలని దుయ్యి బట్టారు. కేవలం తన వారికి కాంట్రాక్టులు అప్పగించాలన్న దుర్బుద్ధి, దురుద్దేశంతో రాయలసీమఎత్తిపోతలపథకాన్ని చేపట్టారని ధ్వజమెత్తారు. పెద్దిరెడ్డి సొంత సంస్థకు ఆయాచితంగా వేలకోట్ల రూపా యలు లబ్ధి చేకూర్చేందుకు దీన్ని అడ్డు పెట్టుకున్నారని విమర్శించారు. జగన్ చేసిన అన్యాయాలకు ప్రత్యక్ష సాక్షిభూతి పెద్దిరెడ్డేనని విమర్శించారు. జగన్ అన్యాయాన్ని తన స్వార్థానికి వాడుకున్న మొట్టమొదటి వ్యక్తి కూడా ఆయనేనన్నారు. ఐదేళ్లలో సీమ సాగునీటి ప్రయోజనాలను కాలరాచి వేలకోట్ల ప్రజాధనాన్ని దోపిడీ చేసిన దుర్మార్గులని విమర్శించారు. ఇలాంటి వ్యక్తులకు కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన పోలవరం - బనకచర్ల ప్రాజెక్టును విమర్శించే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఎంతో ముందు చూపుతో రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రూ.65వేల కోట్లతో ఈ బృహత్తర పథకానికి రూపకల్పన చేశారన్నారు. కేంద్రం వద్ద తనకున్న పలుకుబడి ఉపయోగించి ఈ ప్రాజెక్టు ఆముదం కోసం ప్రయత్నిస్తున్నారని స్పష్టం చేశారు. కృష్ణ గోదావరి నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రంలోనీ ప్రతి ప్రాంతంలో సాగు గణనీయంగా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా వెనుకబడ్డ రాయలసీమ ప్రాంతం సుభీక్షం, సస్యశ్యామలం అవుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ముందుచూపు ఉన్న వ్యక్తిని స్వయాన ప్రధాని నరేంద్ర మోడీనే ప్రశంసించారని గుర్తు చేశారు. ఇలాంటి ఆలోచనలు, ఆచరణ కేవలం చంద్రబాబుకు మాత్రమే సాధ్యమవుతుందని వెల్లడించారు. ఈ ప్రతిపాదనలల్లో కొన్ని అంశాలపై కేంద్రం వివరణ కోరిందన్నారు. వైకాపా ఐదేళ్ల పాలనలో చేయలేని పనులను చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చేస్తుంటే సహించలేని వైకాపా నేతలు ఈ పథకంపై లేనిపోని ఆరోపణలు చేస్తు వివాదం సృష్టించాలని ప్రయత్నిస్తున్నారన్నారు. సీమ ద్రోహులుగా ఇప్పటికే రుజువు చేసుకున్న వైకాపా నేతలకు కృష్ణా, గోదావరి అనుసంధానంపై మాట్లాడే నైతిక హక్కులేదని పేర్కొన్నారు.

2029 నాటికి కూటమి మరింత బలం పుంజుకుంటుంది : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని శ్రీనివాసులు వెల్లడించారు. పేద కుటుంబా లకు ఆర్థిక భరోసాను కల్పించే విధంగా పథకాలను ఇప్పటికే అమల్లోకి తేవడం జరిగిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే 3, పెన్షన్ 4000 చేయడం జరిగి



ందని ఏడాదికి మూడు వంటగ్యాస్ సిలిండర్లు కచ్చితంగా ఇస్తున్నామని తల్లికి వందనం పేరుతో చదువుతున్న ప్రతి విద్యార్థికి చేయడానికి 13000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ కింద త్వరలో ఒక రైతుకు ఏడాదికి 20వేల ఆర్థిక సాయం అందిస్తు న్నట్లు చెప్పారు ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుసర్వీసులోఉచితప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే మరోవైపు అభివృద్ధి లోనురాష్ట్రాన్నిముందుకుతీసుకెళ్లే పగడ్బంది ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాం అన్నారు. ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ఆదుకోవడానికి చంద్రబాబు ముందు ఉంటారన్న భరోసా కల్పిస్తున్నామన్నారు. ప్రజల కోసం ఆయన అనునిత్యం శ్రమిస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. 2029 ఎన్నికల నాటికి కూటమి ప్రభుత్వం మరింత బలం పుంజుకుని భారీ మెజారిటీతో మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుం దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీగాల ఉమ, బీగాల వేణు, పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, టి.హనుమంతు, గాజుల వెంకటేశులు, పి.పురుషోత్తం, యాలపుల వెంకటేశులు , ప్రశాంతి, బెకరి తిప్పేస్వామి, బంగి శంకర్, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## 'దీక్ష' నిర్వాహకులపై కేసు నమోదు చేయాలి

బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గద్దల నాగభూషణం



**అనంతపురం జూలై 4 మనం న్యూస్ :** అనంతపురం జిల్లా కేంద్రంలోని టీవీ టవర్ సమీపంలోదీక్ష జూనియర్ కళాశాల పేరుతో ఉన్న బోగస్ జూనియర్ కళాశాల నిర్వా హకుడు సురేందర్ రెడ్డిపై చీటింగ్ మరియు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గద్దెల నాగభూషణం డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెట్టి మోసానికి పాల్పడడం సమంజసం కాదని నాగభూషణం పేర్కొన్నారు. ఈ కళాశాల బండ్లపల్లి ప్రతాపరెడ్డికి చెందినదా అనే కోణంలో అధికారులు విచారణ చేయాలని నాగభూషణం విజ్ఞప్తి చేశారు. కళాశాల భవనంపై తప్పుడు కోడ్ నంబర్లు రాయించి సమా జాన్ని తప్పుదోవ పట్టించి దోచుకునేందుకు ప్రయత్నించిన సురేందర్ రెడ్డినీ తక్షణం రెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై సోమవారం జిల్లా ఎస్పీ జగదీష్ కు ఫిర్యాదు చేయనున్నట్లు గద్దల నాగభూషణం తెలిపారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

– ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ కమిటీ మెంబర్ కృష్ణమూర్తి



**అనంతపురం, జుల్కె 4 మనంన్యూస్ :** కరవుకు నిలయమైన అనంతపురం ఉమ్మడి జిల్లాలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ కమిటీ మెంబర్ కృష్ణమూర్తి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో రాష్ట్ర ప్రభుత్వం ఫీజు నియంత్ర చట్టాన్ని అమలు చేసి గ్రామీణ ప్రాంతాల్లో పట్టణ ప్రాంతాల్లో ఎంత ఫీజు ఉండాలి.. దాని ప్రకారమే వసూలు చేసే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విధంగా పుస్తకాల వ్యాపారం చేయకూడదని ఉన్నప్పటికీ కార్పొరేట్ విద్యాసంస్థలు వేల రూపాయలకు అమ్ముతున్నారని మండిపడ్డారు. విద్యా దోపిడి ఆపాలన్నారు. అదేవిధంగా ట్రెల్లీస్, ఎడిఫై స్కూళ్లపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. భవన నిర్మాణ పనులు జరుగుతు న్నప్పటికీ తరగతులు జరుగుతున్నా యన్నారు. ఒకే కాంపౌండ్‌లో స్కూల్, కళాశాల నిర్వహిస్తున్నార న్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులెవరని ప్రశ్నించారు. సీబీఎస్ఈ అంటూ విద్యార్థుల తల్లిదండ్రులతో అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవా లని ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ కమిటీ మెంబర్ కృష్ణమూర్తి కోరారు.

## ప్రత్యేక హోదా కోసం ఉద్యమించాలి

■ మరుగునపడిన అంశమే.. కానీ మరచిన అంశం కాదు ■ ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు పోరాడాలి

■ కేసుల వల్ల జగన్, చంద్రబాబు మోదీకి భయపడుతున్నారు ■ ఆల్ఇండియా జైహింద్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దశరథ రామిరెడ్డి

**అనంతపురం, జుల్కె 4 మనంన్యూస్ :** రాష్ట్ర విభజన తర్వాత కేంద్రం ఇచ్చిన వాగ్ధానాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధించుకోలేకపో యామని ఆల్ఇండియా జైహింద్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దశరథ రామిరెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేక హోదా కోసం ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. శుక్రవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆల్ఇండియా జైహింద్ పార్టీ, సమాజ్‌వాదీ పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా' అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన తర్వాత కేంద్రం ఇచ్చిన హామీల్లో ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ పదేళ్లు ఉంటుం దన్నారు. కానీ ప్రస్తుతం ఏపీకి ఎలాంటి రాజధాని లేదన్నారు. అలాగే ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పారన్నారు. దీన్ని కూడా సాధించు



కోలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నామన్నారు. విభజన చట్టం హామీలన్నీ తుంగలో తొక్కారన్నారు. విశాఖ రైల్వేజోన్, అనకాపల్లిలో హైడ్రోజన్ ప్లాంట్ తప్ప మరేవీ మంజూరు కాలేదన్నారు. అప్పటి ముఖ్య మంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి మొదట్లో ప్రత్యేక హోదా కావాలని కేంద్రాన్ని కోరుతూ దీక్షలు చేశారన్నారు. కానీ తర్వాత ప్రత్యేక హోదా ఊసే లేదన్నారు. ఇరువురు ఈ విషయంలో సమాన దోషులన్నారు. వారు ఎదుర్కొంటున్న కేసులను చూసి మోడీకి భయపడుతున్నారన్నారు. ప్రత్యేక హోదాఅడగలేనినిస్సహాయ స్థితిలో ఉన్నారన్నారు. మన ముఖ్యమంత్రులు స్వీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర విశాల ప్రయోజనాలను త్యాగం చేస్తున్నార న్నారు.ప్రత్యేక హోదా మరుగున పడిన అంశమే.. కానీ,మరచినఅంశంకాదన్నారు.ప్రజల్లో నివురు కప్పిన నిప్పులా బాగా నాటుకున్న సెంటిమెంట్‌గా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రధాన ప్రతిపక్షం చేయలేనిఈఅంశాన్నిప్రజా సంఘాలు, ప్రతిపక్షాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యక్ష కార్యా చరణ ఏమి టంటే.. పాఠశాలలు మూయించాలని, ప్రజాప్రతి నిధులను ఘెరావ్ చేయాలని, ప్రభుత్వ కార్యాల యాలు మూయించాలని, ఎక్కడ వాహనాలు అక్కడ తిరగనివ్వరాదని, సకల జనుల సమ్మె, నిరాహార దీక్షలు, ధర్నాలు, కనీసం మార్చ్ నిర్వహించాలని, వెంటనే శాసనసభ సమావేశమై ప్రత్యేక హోదా తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపించాలన్నారు. సమావేశంలో నాయకులు కేవీ రమణ, ఆకుతోటపల్లి నారాయణరెడ్డి, ఆర్పీఎస్ఎస్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉచితంగా అందించే కంది విత్తనాన్ని సద్వినియోగం చేసుకోండి

■ వేరుసెనగకు అంతర పంటగా మరో పంట వేసుకోండి ■ రైతులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన





**అనంతపురం, జూలై 4 మనంన్యూస్ :** ప్రభుత్వం రైతులకు ఉచితంగా అందించే కంది విత్తనాన్ని సద్వినియోగం చేసు కోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండలం నసనకోట గ్రామంలో రైతులకు కంది విత్తనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికా రులు, టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు. గ్రామ పరిధిలోని రైతులకు ఎల్.ఆర్.జి 52, 105 రకం విత్తనం కందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ లో రైతులు వేరుసెనగతో పాటు కందిని అంతర పంటగా వేసుకోవడం ఆనవాయితీగా వస్తోంద న్నారు. కొన్ని చోట్ల కంది మాత్రమే వేసుకుం టురాన్నారు. వేరుసెనగతో పాటు కచ్చితంగా అంతర పంటగా మరో రకం పంట వేసుకో వాలన్నారు. ప్రభుత్వం అందించే కంది విత్తనాన్ని ఎవరూ బయట విక్రయించకూడదన్నారు. వ్యవసాయశాఖ అధికారులు రైతులకు ఎప్ప టికప్పుడు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# కేజీబీవీ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థినులు అస్వస్థత

■ పరామర్శించిన మంత్రి సవిత, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ■ నేతల రాకతో కేజీబీవీ రణరంగం ■ పరస్పర నిందారోపణలు



**సోమందేపల్లి టౌన్ జూలై 4 మనం న్యూస్ :** కలుషిత ఆహారం తిని విద్యార్థినులు అస్వస్థతకు గురైన సంఘటన పెనుగొండ నియోజకవర్గం లోని సోమందేపల్లి మండలం పాపిరెడ్డి పల్లి వద్ద ఉన్న కేజీబీవీ పాఠశాలలో చోటుచేసుకుంది. వివరాలు బాలికలు చెప్పిన మాటల్లో రాత్రిపూట వండిన అన్నం, కలుషిత నీరు, పారిశుద్ధ్య లోపం వల్లే తాము తీవ్ర అస్వస్థతకు గురై డిహైడ్రేషన్ బారిన పడినట్లు పేర్కొంటున్నారు. పదుల సంఖ్యలో బాలికలు వాంతులు విరోచనాలతో పాటు కడుపు నొప్పికి గురైనట్లు తెలుస్తోంది. ఈ విషయమై మాజీ మంత్రి వైసిపి పెనుగొండ నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ పాఠశాలను సందర్శించి బాలికలకు మెరుగైన వైద్యం కల్పించాలని కోరారు. అనంతరం రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మాత్యులు సవితమ్మ పాఠశాల గదులను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులు అసౌకర్యానికి గురైన విషయాన్ని వారి నుండే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో వైసీపీనేతలు టిడిపి నేతలు మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది. పరస్పర నిందారో పణలతో కేజీబీవీ అట్టుడికింది. పలుమార్లు ఉద్రిక్తతలు చోటు చేసుకోగా పెనుగొండ సీఐ రాఘవన్ ఇరు వర్గాలకుసర్దిచెప్పిశాంతింపచేశారు. ఈ సందర్భం లో మాజీమంత్రి చరణ్ పాఠశాల ముందు ధర్నాకు దిగారు. పోలీసులసహకారంతోఇరువర్గాలకు సర్ది చెప్పిపిల్లలబాధ్యతతమదనిసంబంధిత అధికారులు, పాఠశాల యజమాన్యం సిబ్బంది పై చర్యలకు సిఫారసు చేస్తామని పోలీసులు ప్రకటించారు.

చిల్లర రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ వైసిపి... కళ్యాణదుర్గం రాజకీయాలు ఇక్కడ చేస్తామంటే ఊరుకోం...పిల్లల సంరక్షణ బాధ్యత మాదే..మంత్రి సవిత

కేజీబీవీ పాఠశాలలో బాలికలకుఫుడ్ పాయిజన్ జరిగిందన్న విషయం తెలుసుకున్న మంత్రి సవిత హుటాహుటిన పాఠశాలను చేరుకుని బాలికలను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరతీశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మంత్రి మాట్లాడుతూ మాజీమంత్రి ఉషాశ్రీ చరణ్ చిల్లర రాజకీయాలు మానుకోవాలని పేర్కొన్నారు. కళ్యాణదుర్గం తరహా రాజకీయాలు పెనుగొండలో చేస్తామంటేకుదరదుఅన్నారు. కేజీబీవీ విద్యార్థినుల సంరక్షణబాధ్యతతమప్రభుత్వానిదే అన్నారు. అనవసరంగారెచ్చగొట్టే చర్యలు, ప్రభుత్వానికి కించపరిచే విధానాలుమానుకోవా లన్నారు. కేజీబీవీ రాష్ట్రంలో పాఠశాలలన్నిటిని త్వరలో ఆధునికరిస్తామన్నారు.



# రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆలూరు సాంబశివారెడ్డి

జగనన్నకు కృతజ్ఞతలు తెలిపిన ఆలూరు



**గార్లదిన్నె జులై 4 మనం న్యూస్ :** పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, అనంతపురం జిల్లాకు చెందిన పార్టీ ఎన్ఆర్ఐ వింగ్ కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబ శివారెడ్డిని పార్టీ "రాష్ట్ర ప్రధాన కార్యదర్శి"గా నియమించారు. కూటమి ప్రభుత్వం దాఖలు చేసిన అక్రమ కేసు కారణంగా,పార్టీ అనుబంధ విభాగాల ఇన్‌ఛార్జ్ డా. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అందుబాటులో లేరు. ఆయన తిరిగి వచ్చే వరకు, ఆలూరు సాంబశివారెడ్డి తాత్కాలికంగా పార్టీ అనుబంధ విభాగాల వ్యవహారాలను పర్యవేక్షిస్తారని పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి ఆలూరు సాంబశివారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీకి అండగా ఉంటూ, పార్టీ బలోపేతానికితనవంతుగాకృషిచేస్తానని తెలిపారు. అలాగే, పార్టీ అనుబంధ విభాగాల వ్యవహారాలను జగనన్న సూచనల మేరకు పర్యవేక్షిస్తానని స్పష్టం చేశారు.

# ప్రభుత్వాలు మారినా పాత రంగులే

ఇంటింటికి టీడీపీ పర్యటనలో ఎమ్మెల్యే అమిలినేని సీరియస్










**శెట్టూరు జులై 04 మనంన్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది కావస్తున్నా పంచాయితీ కార్యాలయాలకు పాతరంగులతోబోసి పోతు న్నాయంటూ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సంబంధిత అధికా రులపై మండిపడ్డారు. మండల పరిధిలోబుధవారం,గురువారాలలో పెరుగుపాళ్యం, అయ్యగార్లపల్లి, గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేఅమిలినేని సురేంద్రబాబులు హాజర య్యారు, అందులో భాగంగా అయ్యగార్లపల్లి, పెరుగుపాళ్యం,గ్రామాల్లో ఉన్న పంచాయితీ కార్యాలయాలకు పాత రంగులు ఉండటంతో అధికారులపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. అక్కడున్న ప్రభుత్వ సిబ్బందిని మందలించి వెంటనే కొత్త రంగులు వేయాలన్నారు. ఇంకా మండలమంతా పర్యటించి ఎక్కడెక్కడ ప్రభుత్వ కార్యాలయాలకు పాత రంగులు ఉన్నాయో అక్కడ కొత్త రంగులు వేయించాలని ఎంపీడీఓ జిలాన్ భాషకు తెలిపారు. అందుకు స్పందించిన ఎంపీడీఓ జిలాన్ బాషా వెంటనే పాతరంగులు తొలగించి కొత్త రంగులు వేయించటానికి చర్యలు చేపడతామన్నారు.

# ఏడాది పాలనలో అభివృద్ధి సంక్షేమం



**అగళి,జులై 04 మనంన్యూస్:** ఏడాది పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి సంక్షేమం జరిగిందని మండల కన్వీనర్ మధూడి తిప్పేస్వామి పేర్కొన్నారు. మండల పరిధిలోని నరసంబూది గ్రామంలో శుక్రవారం మండల కన్వీనర్ మధూడి తిప్పేస్వామి, ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి సంవత్సరం కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని అలాగే భవిష్యత్తులో జరిగే అభివృద్ధి గురించి వివరించారు.అనంతరం ప్రతి ఇంటి ఇంటికి వెళ్ళి ఈ ఏడాది సుపరిపాలన పై ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తిప్పేస్వామి,మాజీ కోఆప్షన్ మెంబర్ రంగప్ప,మాజీ మండల ప్రధాన కార్యదర్శి జయప్ప,మండల తెలుగు యువత అధ్యక్షుడు గోవిందరాజు,ఫీల్డ్ అసిస్టెంట్ దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కనిపిస్తోంది

■ ప్రజలు ఈ ప్రభుత్వంపై పూర్తి సంతృప్తిగా ఉన్నారు.. పరిటాల శ్రీరామ్ ■ సుబ్బరావుపేటలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

■ ఎంపీ పార్థసారథితో పాటు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసిన శ్రీరామ్ ■ పలు సమస్యల్ని శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చిన గ్రామస్థులు

**ధర్మవరం జులై 04మనం న్యూస్ :** తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి కనిపిస్తోందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం మండలం సుబ్బరావుపేట గ్రామంలో శుక్రవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీ బి.కె.పార్థసారథితో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శ్రీరామ్ ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాల అమలుపై ప్రజల నుంచి మంచి స్పందన కనిపించింది. కొన్ని చోట్ల పథకాలు అందని వారు శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని సాంకేతిక కారణాలు ఉండగా.. మరికొన్ని చోట్ల గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు తొలగింపు వలన ఇలా జరిగిందని తెలియజేశారు. వీటన్నింటినీ కచ్చితంగా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో సచివాలయం వద్ద రైతులకు కంది విత్తనం పంపిణీ చేశారు. ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఉపయోగపడే విధంగా కందులు పంపిణీ చేస్తోందన్నారు. రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఏడాది పాలనలో దాదాపు 90శాతం హామీలు నెరవేర్చామన్నారు. అయితే ఇది తొలి అడుగు మాత్రమేనని.. ఇంకా చేయాల్సింది చాలా ఉందన్నారు. ఇంకా నాలుగేళ్లలో చేయాల్సిన కార్యక్రమాల గురించి ఒ?క ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తామన్నారు. కూటమి వచ్చాకనే గ్రామాల్లో మార్పు కనిపిస్తోందన్నారు. రోడ్లు



మొదలుకొని గ్రామాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో గత ప్రభుత్వం విఫలమైందన్నారు. కానీ ప్రచారం మాత్రం ఎంతో అద్భుతం చేసినట్టు చెప్పుకున్నారన్నారు. వైసీపీ చేసిన వినాశనం వలన అభివృద్ధి ఆగిందని.. దీనిని ముఖ్యమంత్రి పూర్తి స్థాయిలో గాడిలో పెడుతున్నారన్నారు. ప్రస్తుతం ఈ కార్యక్రమం ద్వారా తాము ప్రజలను కలుసుకునేందుకు ఒ?క మంచి అవకాశమని.. కేవలం చేసిన పని గురించి చెప్పడమే కాకుండా సమస్యలు తెలుసుకుంటున్నామని శ్రీరామ్ చెప్పారు.ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ ఏడాది పాలనలో రాష్ట్రంలో ఎంతో మార్పు కనిపిస్తోందన్నారు. అమరావతి, పోలవరం వంటి ప్రాజెక్టుల్లో వేగం కనిపిస్తోందన్నారు. అలాగే రాష్ట్రానికి పెట్టుబడులు రావడం, ఉద్యోగల కల్పనపై ప్రజల్లో సంతోషం కనిపిస్తోందన్నారు.

# మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే మంచి ఆరోగ్యం

మురికినీటి కాలువలను పరిశీలించిన ఎంపీడీవో మునియప్ప

**ఆమడగూరు జులై 4 మనం న్యూస్ :** ఆమడగూరు మండల కేంద్రం నందు శానిటేషన్ కార్యక్రమంలో భాగంగా పరిసరాలు శుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యం భాగ్యం కలుగుతుం దని,స్థానిక ఎంపీడీవో మునియప్ప తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలోని బీసీకాలనిలో శానిటేషన్ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో మునియప్ప పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజలందరికీ తడి చత్త, పొడి చెత్త వేరు వేరు చేయాలని తప్పనిసరిగా ప్రజలందరూ చెత్తని రోడ్డు మీద వేయ కుండా, గ్రీన్ అంబాసిటర్ వాళ్ళకి ఇవ్వాలని చెప్పారు. ఏవిఆర్ఎస్ కాల్స్ ప్రభుత్వం నుండి వచ్చిన వాటికి,ఒకటి సమాధానం నొక్కాలని ప్రజలకు అవగాహన కల్పించారు. డ్రైనేజి కాలువ లేకపోవ డంతో దుర్వాసన వెదజల్లుతుండంతో వెంటనే డ్రైనేజి కాలువ నిర్మించాలని, సంబందిత అధికా రులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



## అగళి మండల ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ



**అగళి,జులై 04 మనంన్యూస్:** మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సూపరింటెండెంట్ ఫై రోజ్, మలేరియా ఎం పి హెచ్ ఓ గఫూర్, అసిస్టెంట్ లక్ష్మీనాయక్,లు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అదనపు భవన నిర్మాణపు పనులను కూడా తనిఖీ చేయడం జరిగినది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను, ల్యాబ్, ఫార్మసీ, లేబర్ రూమ్,లను పరిశీలించారు.అనంతరం ఆరోగ్య సిబ్బందితో ప్రతి ప్రోగ్రామ్ పై ఆరా తీశారు.ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శివానంద,డాక్టర్ చిదానందప్ప,సూపర్వైజర్ జయమ్మ,ల్యాబ్ టెక్నీషియన్ భూషణ్ నాయక్,ఆరోగ్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు వున్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

తరిమెల రామాంజనేయులు



**సింగనమల జులై 4 మనంన్యూస్ :** సింగనమల మండల కేంద్రంలో ఆర్టిసి బస్టాండ్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తామని తెలపడం అయినది అదేవిధంగా సింగనమలలో పంచాయతీ లోపనిచేస్తున్నపారిశుద్ధ్యకార్మికులకుసన్మానించిపూలమాలలు వేసి కార్మికులకు దుస్తులు పంపిణీ చేయడం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగన మల మండలం డిప్యూటీ తాసిల్దార్ వీఆర్వో తాతయ్య పాల్గొ నీ పంపిణీ చేయడం జరిగింది సింగనమల మండలం జిల్లా కమిటీ సభ్యుడు తరిమెల రామాంజనేయులుఆధ్వర్యంలోకార్మికులకుదుస్తులుపంపిణీచేసి ఈ కార్యక్ర మంలోఅఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు సహాయ కార్యదర్శికృష్ణమండలకమిటీసభ్యులు లక్ష్మీ రంగయ్య బూసి ముని శ్రీరాములు గాలదిన్నె మండలం నుండి మండల కార్యదర్శి రాజశేఖర్ కమిటీ సభ్యులు ఖాదర్ భాషా తదితరులు పాల్గొన్నారు రాబోయే కాలంలో కార్మికుల సమస్యల కొరకైకనీస వేతన చట్టం అమలు చేయాలని కార్మికులు కు రావలసిన బాకీలు వెంటనే విడుదల చేయాలని సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తామని అఖిల భారత రైతు కూలీ సంఘం సింగనమల కమిటీ తెలియజేస్తున్నది

## ఘనంగా అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు

**అగళి,జులై 04 మనంన్యూస్ :** అల్లూరి సీతారామరాజు128 వ జయంతి సందర్భంగా మండల ప్రజా పరిషత్ అగళి నందు మండల అభివృద్ధి అధికారి రాజేంద్రప్రసాద్ సమక్షంలో జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటిష్ వారిపై వ్యతిరేకంగా పోరాడి బ్రిటిష్ అధికారుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ మంజునాథ్, ఎంపీడీవోకార్యాలయసిబ్బంది జూనియర్ అసిస్టెంట్ అమృత వల్లి, జూనియర్ ఇంజనీర్ ఈరప్ప,కంప్యూటర్ ఆపరేటర్ టెక్నికల్ అసిస్టెంట్లు రమేష్,దేవగిరి, క్షేత్రసహాయకులు రంగనాథ్, దేవరాజ్, జగదీష్, బళ్ళిలింగన్న, మంజునాథ్, శివరాజు, జగన్నాథ, రఘు,హనుమంతరాయప్ప, తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి వేడుకలు



తహసిల్దార్ సుబ్బారావు

**అగళి,జులై 04 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాల యంలో తహసీల్దార్ సుబ్బారావు ఆధ్వర్యంలో శుక్రవారం విప్లవ వీరుడు అల్లూరి సీతారామారాజు 128వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం తహసిల్దార్ సుబ్బారావు మాట్లాడుతూఅల్లూరి సీతారామరాజు 1897 జులై 4న విశాఖపట్నం జిల్లా పాండ్రంగిలో జన్మించారు.అయితే పెరిగింది మాత్రం పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లులో రామరాజు తండ్రి వెంకట రామరాజు,తల్లి సూర్యనారాయణమ్మ.9వ తరగతి వరకు చదివిన అల్లూరి సంస్కృతం, జోతిష్యశాస్త్రం, జాతక శాస్త్రం, విలువిద్య, గుర్రపు స్వారీలో ప్రావీణ్యం పొందారు.1917లో విశాఖపట్నం జిల్లా క్రిష్ణదేవీపేట ద్వారా మన్యంలోకి అడుగుపెట్టారు.మన్యం ప్రజల దీన స్థితిగతులను పరిశీలించి, బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా విప్లవానికి సిద్ధం కావాలని మన్యం ప్రజలను పురిగొల్పారు.సీతారామరాజు ప్రధాన అనుచరుడు,సేనాని గాం గంటందొర,ఈయనది నడింపాలెం గ్రామం.గంటందొర, మిగిలిన అనుచరుల సాయంతో బ్రిటిష్ అధికారులపై విప్లవానికి అల్లూరి తెరతీశారు.1922 ఆగస్టు 22న చింతపల్లి పోలీస్ స్టేషన్పై తొలిసారి దాడి చేశారు. 23వ తేదీన క్రిష్ణదేవీపేట పోలీస్ స్టేషన్, 24న తూర్పుగోదావరి జిల్లా రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్పై దాడిచేశారు.ఈ మూడు స్టేషన్లపై దాడి ద్వారా భారీగా ఆయుధాలను సేకరించుకొని విప్లవం ప్రారంభించారు.ఇక అక్కడి నుంచి వరసపెట్టి పోలీస్ స్టేషన్లపై దాడులు చేస్తూ బ్రిటిష్ అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు అల్లూరి.ఈ విప్లవాన్ని ఎలాగైనా అణచి వేయాలని నిర్ణయించుకున్న బ్రిటిష్ ప్రభుత్వం.. మన్యంలో ముమ్మర చర్యలు చేపట్టి చాలా మంది అల్లూరి సీతారామ రాజు అనుచరులను చంపేసింది.బ్రిటిష్ ప్రభుత్వం మన్యం ప్రజలను కాల్చుకు తినడం మొదలుపెట్టింది. ప్రభుత్వం ప్రజలను పెడుతున్న కష్టాలను చూడలేని రాజు ప్రాణత్యాగానికి సిద్ధపడ్డారు.1924 మే 7న విశాఖపట్నం జిల్లా మంప గ్రామానికి సమీపాన రాజు స్వయంగా లొంగిపోయారు. సీతారామరాజుపై పగతో రగిలిపోతున్న బ్రిటిష్ అధికారులు ఆయనను చింతచెట్టుకు కట్టి కాల్చిచంపారు.1924 మే 8న అల్లూరి సీతారామరాజు అనుచరులు ఆయన భౌతికకాయాన్ని క్రిష్ణదేవీపేటకు తీసుకువచ్చి తాండవ నది పక్కన దహన క్రియలు జరిపారు.అల్లూరి సీతారామరాజు ఆశించి కలలుగన్న స్వాతంత్ర్యం ఆయన ఆత్మత్యాగం చేసిన 23 సంవత్సరాలకు ఆగస్టు15,1947న భారత ప్రజలకు లభించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ చంద్రశేఖర రావు, సీనియర్ సహాయకులు గురన్న,జూనియర్ సహాయకులు వెంకట సతీష్,వీఆర్వోలు దొడ్డేగౌడ్,నరసింహమూర్తి, చంద్రమౌళి,కుమారి,లావణ్య, వరలక్ష్మి,అటెండర్ గోవిందప్ప, సర్వేయర్లు,వీఆర్ఏలు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్టంలో బీసీలను గుర్తించండి

– కూటమి ప్రభుత్వం పేరుకే బీసీల పార్టీ,బీసీలను నట్టేట ముంచింది – నియోజకవర్గ బీసీ సెల్ ప్రెసిడెంట్ రామాంజనేయులు

**హిందూపురం జూలై 04 (మనం న్యూస్) :** కూటమి ప్రభుత్వం బీసీలకు అన్ని విధాలుగా న్యాయం చేస్తున్నామని అన్ని రంగాల్లో కూడా ముందుకు తీసుకెళ్తున్నామని గత ఎన్నికల్లో అనేక హామీలను రూపించి నేడు బీసీలు అంటే ఏమాత్రం కూడా గౌరవం లేక గుర్తింపు లేక వారిపై దాడులు కూడా చేయిస్తున్నారని సంక్షేమ పథకాల అమలు లో బీసీలకు ఏమాత్రం గుర్తింపు లేదని హిందూ పురంనియోజకవర్గంబీసీ సెల్ ఇంచార్జ్ మానేంపల్లి రామాంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన బీసీలకు తినలేని గుర్తింపు ఇస్తామని ఎన్ని కల్లో ఎన్నో హామీలు గుప్పించి మోసం చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలోబీసీలందరికి ప్రత్యేకమైన గుర్తింపు ఇస్తామని అందులో ముఖ్యంగా 50 ఏళ్ళ నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇస్తామని ఇలా నమ్మించి బీసీలను నట్టేట ముంచిందని ఆయన ధ్వజమెత్తారు. ఎన్నికల సందర్భంలోనే బీసీలు గుర్తుకొస్తారని గెలిచిన తర్వాత ఏమాత్రం కూడా బీసీల గురించి పట్టించుకోని దాఖలాలు లేవని కాబట్టి వెంటనే బీసీలకు తగిన గుర్తింపు అదే విధంగా గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చ కపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం తీరుతామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో 80 శాతం మంది బీసీలు ఓటు బ్యాంకు కలిగి ఉన్నారని అటువంటి బీసీలకు ఏమాత్రం



ప్రాధాన్య కల్పించకుండా కేవలం మాయమాట లతో మోసం చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల అమలు తీరులో బీసీలకు సంబంధించి గతంలో ప్రకటించిన విధంగా హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగాఆయనడిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీలపై జరుగుతున్న దాడులను ఆయన గుర్తు చేశారు.బీసీలపై దాడులు చేస్తే సహించేది లేదని కూడా ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. మహిళా బీసీలకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పిస్తామని అప్పట్లో చెప్పిన హామీలన్నీ నీటి మూటలుగా మిగిలిపోయాయి అన్నారు. మా ప్రభుత్వంలో 45 సంవత్సరాల నుండి నా ప్రతి మహిళకు సంవత్సరానికి 18 వేల రూపాయలు అకౌంట్ లోకి వేసి డివిడి ద్వారా ఆదుకున్న ప్రభుత్వం వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం అని ఆయన గుర్తు చేశారు. ఆ సంక్షేమ పథకాలు తీరు ప్రభు త్వాలు కూడా చేయ లేరని మా జగనన్న చేసిన సంక్షేమ పథకాల్లో మీరు చేసి చూపించాలని ఆయన తెలిపారు. మా నాయకుడు చెప్పిన విధంగా మేనిఫెస్టోలో ప్రతి ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు చేసిన ఘనత మా ప్రభుత్వానికి దక్కుతుందనిఈసందర్భంగాఆయన గుర్తు చేశారు. నేడు అన్ని రంగాల ప్రజలు వ్యాపారాలు లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని పక్క రాష్ట్రాలకు వలసలు వెళుతున్నారని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగాముఖ్యంగాహిందూ పురం నియోజవర్గ ప్రాంతంలో బీసీలు అధికంగా ఉన్నారని కనీసం వారికి ఉపాధి కల్పించే విషయంలో కూడా సరైన సదుపాయాలు కల్పించలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో కూటమిప్రభుత్వం ఉందని ఆయన విమర్శించారు. దీంతోపాటు నిరుద్యోగ యువతీ యువకులకు పెన్షన్ అందిస్తామని చెప్పిన మాటలు కేవలం హామీలతోనే మిగిలిపోయాయన్నారు. చివరిగా రాష్ట్రంలో బీసీలకు గతంలో చెప్పిన విధంగా న్యాయం జరగకపోతే త్వరలో మా పార్టీ తరపున పెద్ద ఎత్తున మా నాయకుని పిలుపుమేరకు ఆందోళనకు సిద్ధమవుతున్నామని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు.

## తెదేపాతోనే రాప్తాడులో రెట్టింపు అభివృద్ధి : రాప్తాడు డైరెక్టర్ రామాంజనమ్మ

**రాప్తాడు,జూలై 4,మనం న్యూస్:** రాప్తాడు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే పరిటాల సునీతతోనే రాప్తాడు నియోజ కవర్గంలో రెట్టింపు అభివృద్ధి జరుగుతోందని రాప్తాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామాంజనమ్మ ( స్వర్ణక్క ) తెలిపారు.శుక్రవారం రాప్తాడులో డైరెక్టర్ మాట్లాడుతూ రాప్తాడు నియో జకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ఎమ్మెల్యే పరిటాల సునీత సమావేశమై పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించార న్నారు. మంజూరైన నిధులతో సీసీ దారులు, మురుగు కాలువలు నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. హంద్రీనీవా, పీఏబీఆర్



కాలువలతో చెరువులన్నిటికీ నీరు సరఫరా చేయించి నీటితో నింపడం తో రైతులందరూ పెద్ద ఎత్తున పంటలు సాగు చేసి అధిక దిగు బడులు తీసుకు వస్తున్నారన్నారు. ఊరూరా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చేయి ంచి తల్లికి వందనం నిధులు మంజూరు చేయించడంతో చిన్నా రులందరూ చదువుతున్నారన్నారు. అన్నా క్యాంటీన్ లు నిర్మించి పేదల ఆకలి తీర్చుతున్నారన్నారు. రాప్తాడులో రేమాండ్స్ సంస్థను మంజూరు చేయించడంతో స్థానికంగా మహిళలకు చేయూత వస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి పనులు చేయించి అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

# వైసిపి ప్రభుత్వ హయంలో రాజధాని ,పోలవరం నిర్మాణం గాలికొదిలేశారు



**కొత్త చెరువు జులై 04 మనంన్యూస్ :** గత ఐదేళ్ల వైసిపి పాలనలో అమరావతి రాజధాని పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులను పూర్తిగా గాలికి వదిలేశారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విమర్శించారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు మండలం మరుకుంట పల్లి పంచాయతీలో ఇంటింటికి కూటమి ప్రభుత్వ పాలన కార్యక్రమంలో భాగంగా హిందూపురం పార్లమెంట్ ఎంపీ పార్థసారథి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజన్నప్ప తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. మరుకుంట పల్లికి విచ్చేసిన ఎమ్మెల్యే ,ఎంపీ, మాజీ మంత్రి కి గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ ప్రజలు నీరాజనాలు పలికారు. ముందుగా గ్రామంలో బీరప్ప స్వామి ఆలయం వద్ద రూ.10లక్షలతో కమ్యూనిటీ భవనానికి భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ...... గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆర్థికంగా సర్వనాశనం చేశారని,కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులు పరుగులు పెట్టిస్తున్నారని,అంతే కాకుండా ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన తల్లికి వందనం పథకం కింద ఇంట్లో చదివే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో రూ.15 వేలు మంజూరు చేశారని, అంతేకాకుండా 3వేలు ఉన్న పెన్షన్ రూ. 4 వేలకు పెంచి ప్రతినెల 1వ తారీఖున సాయంకాలం లోపు 64 లక్షల పేద కుటుంబాలకు పింఛన్లు మంజూరు చేసిన ఏకైక ప్రభుత్వం దేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దక్కుతుందని తెలిపారు. అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంపద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడని తెలిపారు. ప్రతి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా అందజేస్తున్నారు అన్నారు అంతే కాకుండా అతి త్వరలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు పంట పెట్టుబడి సాయం కింద తొలి విడతగా 7000 రూపాయలు అందజేస్తామని తెలిపారు. అంతేకాకుండా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. మరో 20 ఏళు రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం ఉండాలని చంద్రబాబు నాయుడే ముఖ్యమంత్రి గా ఉండాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు పరుగులు పెట్టిస్తున్నారని ఎమ్మెల్యే సింధూర రెడ్డి తెలిపారు. ఎంపీ బి కె పార్థసారథి మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి ధ్యేయం గా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని,సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంతో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటి వద్దకు వెళ్లి తెలియజేస్తామని,. 2019 నుంచి 2004 వరకు రాష్ట్రంలో చీకటి పాలన సాగిందని ఎంపీ తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి వైపు నడిపించే సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారని పేర్కొన్నారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం లో ఆర్థిక విధ్వంసం కొనసాగిందని మరో 50 ఏళ్లు అభివృద్ధిలో రాష్ట్ర వెనుకబడిందన్నారు. ఇలాంటి తరుణంలో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. దేశానికే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. రాష్ట్రంలో 204 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదలకు మూడు పూటలా కడుపునిండా అన్నం తినే భాగ్యాన్ని కూటమీ



ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో193చెరువులురెండురిజర్వాయర్లను కృష్ణా జిల్లాలతో నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పని చేస్తున్నారని అభినందించారు. వడ్డెర సామాజిక వర్గానికి 80 లక్షలతో ఎంపీ లాండ్స్ ద్వారా ఒక కళ్యాణ మండపాన్ని ఓడి చెరువు ప్రాంతంలో ఏర్పాటు చేసినందుకు , కురుబలకు కమ్యూనిటీభవనంనిర్మాణానికి రూ 10 లక్షలు మంజూరు చెసిన ఎంపీ పార్థసారథిని మాజీమంత్రి ప్రత్యేకంగా అభినందించారు.పార్టీకోసం బాగా కష్టపడిన కార్యకర్తలను గుర్తించి వారికి భవిష్యత్తులో తగిన ప్రాధాన్యత కల్పిస్తామనిమాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. హిందూపురం పార్లమెంట్ టిడిపి జిల్లా అధ్యక్షులు అంజనప్ప మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని కొనియాడారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలసహకారంతో ఏపిలో అభివృద్ధి జరుగుతుందని మరో ఐదేళ్లలో అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్గా మారుతుందన్నారు. అనంతరం ఇంటింటికి కూటమి ప్రభుత్వ పాలన అనే కార్యక్రమంలో భాగంగా మరకుంటపల్లి నుంచి పోతులకుంట గ్రామానికి వెళ్తున్న దారిలో వేరుశనగ పంట పొలంలో కలుపుతీస్తున్న కూలీల దగ్గరికి వెళ్లి ఎమ్మెల్యే ఆప్యాయంగా వారిని పలకరించారు. వారితోపాటు పొలంలో కలుపు తీసి కొద్దిసేపు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను

- ముఖ్యమంత్రి చంద్రబాబు సంపద సృష్టించి ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు
- ఏపీలో మరో 20 ఏళ్లు స్థిరమైన ప్రభుత్వాన్ని ఇస్తే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు
- వేరుశనగ పంటలో కూలీలతో కలసి కలుపుతీసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- త్వరలో రైతు ఖాతాలో అన్నదాత సుఖీభవ డబ్బులు జమ
- ఇంటింటికి కూటమి పాలనలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

వారికి ఎమ్మెల్యే స్వయంగా వివరించారు. అతి త్వరలో రాష్ట్రంలోని అర్హులైన రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా తొలి విడతగా 7000 రూపాయలు డబ్బులు రైతు ఖాతాలో జమ చేయనున్నట్లు రైతులకు శుభవార్త తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు టిడిపి మండల కన్వీనర్లు రామకృష్ణ వలిపి శ్రీనివాసులు టిడిపి సీనియర్ నాయకులు సాలెక్క గారి శ్రీనివాసులు మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి , పోతుల ఉంటా మాజీ సర్పంచ్ సూర్యనారాయణ ,సామకోటి ఆదినారాయణ, సురేష్ ,సుధాకర్ , బండ్లపల్లి సర్పంచ్ రవి ,లోకేశ్ భాగ్య, అనిల్ కుమార్, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# రైతన్నల అభివృద్దే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ధ్యేయం..

- ఎన్.ఎఫ్.ఎస్.ఎం. కింద కందుల మినీకిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన నియోజకవర్గం ఇంచార్జి హరీష్ బాబు - రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ నేతృత్వంలో రైతులకు మెరుగైన భవిష్యత్.. హరీష్ బాబు



**ధర్మవరం జూలై 04 మనంన్యూస్ :** రైతుల సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పరమావధియని నియోజకవర్గం ఇంచార్జి హరీష్ బాబు పేర్కొన్నారు. వ్యవసాయరంగ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ ఆహార భద్రత మిషన్ కింద,రబి పంటలకు ప్రోత్సాహంగా నాణ్యమైన కందుల మినీకిట్ల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు శుక్రవారం ధర్మవరం రూరల్ మండలం దర్శినమల గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి కేటాయించబడిన మొత్తం 10,473 కిట్లకు (418.92 క్వింటాళ్లకు) పైగా నాణ్యమైన విత్తనాలను నాలుగు మండలాలకు చెందిన అర్హులైన రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. వాటిలో ధర్మవరం మండలానికి 2,758 కిట్లు, బత్తలపల్లి మండలానికి 2,085, తాడిమరి మండలానికి 1,380, ముదిగుబ్బ మండలానికి 4,250 కిట్లు కేటాయించడం జరిగింది. ఇది ఒక రకంగా రైతుల ఆశలకు అనుగుణంగా మారిన పథకంగా నిలిచింది. కేంద్ర ప్రభుత్వం రైతుల శ్రేయ స్సును దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఎన్.ఎఫ్.ఎస్.ఎం మిషన్ ద్వారా మిల్లెట్లతో పాటు కందుల పంటలకు నాణ్యమైన విత్తనాలు అందిస్తున్నారు. శిక్షణ, ఆర్థిక సాయాన్ని కల్పించడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకత పెరిగేలా, ఆదాయ స్థాయిలో వృద్ధి జరిగేలా కేంద్రం చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో కేంద్రం విస్తృత ప్రణాళికలు రూపొందించింది.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన హరీష్ బాబు మాట్లాడుతూ - రైతన్నల బాగోగులు పట్టించుకునే ప్రభుత్వం ఇవాళ కేంద్రంలో ఉందన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ప్రతి గ్రామానికి, ప్రతి రైతుకు మద్దతుగా వ్యవసాయ రంగ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పంపిణీ చేసిన కందుల మినీకిట్లు రైతుల పంటల నాణ్యతను పెంచి, వారికొక భరోసా కలిగిస్తాయన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా రైతుకు భరోసా, భవిష్యత్తుకు అండగా నిలబడుతున్నది బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమని హరీష్ బాబు పేర్కొన్నారు. రైతన్నల అభివృద్దే మన ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎల్. లక్ష్మా నాయక్, మండల వ్యవసాయ అధికారి ఎన్.ఎమ్. ముస్తఫా, ఎం.పి.ఈ.ఓ రాజేశ్వరి, బీజేపీ రూరల్ అధ్యక్షుడు గొట్లూరు చంద్ర, నాయకులు పోతుకుంట రాజు, పోతులనాగేపల్లి లక్ష్మీనారాయణ, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



# భైరవాని తిప్ప ప్రాజెక్టుకు క్రిష్ణా జలాలు తీసుకొస్తాం : ప్రభుత్వ విప్ కాలవ

**రాయదుర్గం జూలై 4 మనం న్యూస్ :** జీడిపల్లి రిజర్వాయర్ నుండి భైరవాణి తిప్ప ప్రాజెక్టుకు కృష్ణా జలాల తరలింపు ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. రాయదుర్గం పట్టణంలో శుక్రవారం ఆయన ఇరిగేషన్ అధికారులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. వైకాపా పాలనలో ఆగిపోయిన జీడిపల్లి - భైరవానితిప్ప పనులను శనివారం పునః ప్రారంభిస్తుండటం తనకు ఎంతగానో ఆనందంగా ఉందన్నారు. వెనుకబడ్డ రాయదుర్గం కళ్యాణదుర్గం ప్రాంతాల రైతులకు ఈ ప్రాజెక్టు ద్వారా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని స్పష్టం చేశారు. గత టిడిపి పాలనలో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి చంద్రబాబు రూ.968 కోట్లు మంజూరు చేశారని గుర్తు చేశారు. 2019 నాటికి టిడిపి పాలనలోనే దాదాపు 30 శాతం పనులు పూర్తి చేశామన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ఐదేళ్లపాటు ఈ పనులను పూర్తిగా స్తంభింప చేసిందన్నారు. వెనుకబడ్డ ప్రాంతాభివృద్ధికి వరప్రసాదంగా భావిస్తున్న ఈ ప్రాజెక్టు ప్రాముఖ్యతను నేమకల్లు పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆగిపోయిన పనులను తిరిగి ప్రారంభించేలా అవసరమైన చర్యలు తీసుకుంటామనిఅప్పట్లోసీఎం. హామీ ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నేడు కార్యారూపం దాల్చుతోందని హర్షం వ్యక్తపరిచారు.ఆగిపోయినపనులుతిరిగి ప్రారంభిస్తుండటం తనకు ఎంతో ఆనందాన్నీ ఇస్తోందన్నారు. ప్రజల పట్ల బాధ్యత ఉన్న ప్రభుత్వం కాబట్టే చంద్రబాబు నాయకత్వంలోని కూటమీ ప్రభుత్వం వారికి అవసరమైన పనులు చేయటానికి ముందుంటుంది అన్నారు. ఆగిపోయిన పనులను తిరిగి కొనసాగిస్తూ వాటిని త్వరగా పూర్తిచేసుకోవడానికితానుకళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. పనులు ప్రారంభానికి తోడ్పాటు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లాకు చెందిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ లకు కాలవ కృతజ్ఞతలు తెలియజేశారు



# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఏఐటియుసి డిమాండ్




**హిందూపురం జూలై 04 (మనంన్యూస్)** : హిందూపురం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలనీ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునకి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈ నెల మూడో తేదీ నుండి 15వ తేదీ వరకు దశల వారి ఆందోళన కార్యక్రమాలకు రాష్ట్ర సమితి పిలుపు ఇచ్చిందని, 15వ తేదీ చలో విజయవాడ కార్యక్రమం ను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రధాన డిమాండ్లుగా మున్సిపల్ రంగంలో ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు, పార్కు కూలీలకు, ఆఫీస్ సిబ్బందికి, టౌన్ ప్లానింగ్ సిబ్బందికి కేటగిరీల వారీగా 21000 నుండి 24 వేల రూపాయల వేతనాలు జీవో ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం పెంచాలని డిమాండ్‌చేశారు. మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, అవుట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, రిటైర్డ్ మరియు చనిపోయినవారిస్థానంలోవారికుటుంబంలోనే ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ఏడు నెలల నుండి పెండింగ్లో ఉన్న గొల్లపల్లి వాటర్ వర్కర్స్ జీతాలు చెల్లించాలని, ఈఎస్ఐ,పిఎఫ్ చెల్లించి ఆప్కాస్ విధానంలోకి గొల్లపల్లి వాటర్ వర్కర్స్ ను తీసుకురావాలని, స్కూల్ స్వీపర్లకు మరియు వాచ్మెన్ లకు కనీస వేతనం 21000 అమలు చేయాలని తదితర డిమాండ్లతో కమిషనర్ గారికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి, మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నరేష్, సుబ్రహ్మణ్యం,గిరి, మారుతి,నందీష్, శివ శంకర్, ఐరన్, గొల్లపల్లి వాటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమేష్, అభిషేక్ పాల్గొన్నారు.

# చౌడేశ్వరిఅమ్మవారి జయంతి అంగరంగ వైభవంగా నిర్వహిద్దాం

ఆలయ ధర్మకర్త డిసి. ఈశ్వరయ్య

**సోమందేపల్లి టౌన్ జూలై 4 మనంన్యూస్** : తొగట వీర క్షత్రియులు ఆరాధ్య దైవం, కొంగుబంగారమై విరాజుల్లు, శ్రీ చౌడేశ్వరి మాత జయంతి వేడుకలు ఈనెల 25న అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య పేర్కొన్నారు. ప్రత్యేక జూలై మాసంలో అమ్మవారి జయంతి వేడుకలు నిర్వహించడంఆనవాయితీ. ఈఏడాది జరగబోయే చౌడేశ్వరీ అమ్మవారికి బోణాలను ఏర్పాటుచేసి కనీవిని ఎరుగని రీతిలో నిర్వహిద్దామనిపిలుపునిచ్చారు. కుల మతాలకు అతీతంగా గ్రామస్తులందరూ పాల్గొనాలని, అంతేకాకుండా సుదూర ప్రాంతాలైన కర్ణాటక తమిళనాడు తెలంగాణకు సంబంధించిన భక్తులు కూడా పాల్గొనాలని కోరారు. నాటి కార్యక్రమానికి హాజరయ్యే భక్తులకు అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటాయని, తీర్థ ప్రసాదాలతో పాటు భోజనం వసతి కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.



# ఉపాధ్యాయులకు ఆత్మీయ ఆహ్వానం వీడ్కోలు సభ

**పెనుగొండ/పరిగి జూలై 04 (మనం న్యూస్)** : శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండలం శాసనకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా తమ సేవలను అందించి ఇతర పాఠశాలలకు బదిలీపై వెళ్తున్న జానకి, చంద్రకళ, నరసప్ప లకు పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు ఇతర పాఠశాలల నుండి తమ పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు పాండురంగప్ప, లక్ష్మీపతి, శ్రీన లకు ఆత్మీయ ఆహ్వానం పలికారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు శ్రీధరమూర్తి , లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయండి

- ప్రజల సంతృప్తిలో మీ సంతోషాన్ని చూసుకోండి
- పేదలకు స్థితిమంతుల ద్వారా సాయం అందేలా చేయండి
- అధికార యంత్రాంగాన్ని ఆదేశించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం జూలై 4 మనం న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గం 2047 నాటికి ఏ విధంగా ఉండాలన్న దానిపై స్పష్టమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికార యంత్రాంగాన్ని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ఆదేశించారు. రాయదుర్గం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జరిగిన నియోజకవర్గ విజన్ ప్రణాళికపై అధికారులతో చర్చించారు. ప్రజలను పేదరికం నుండి అభివృద్ధివైపు తీసుకెళ్లడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించడానికి వీలుగా హౌస్ హోల్డ్ మ్యాపింగ్ సిద్ధం చేశారన్నారు. అయితే ఇందులో కొన్ని పొరపాట్లు, సాంకేతిక కారణాలతో అక్కడక్కడ అర్హులకు ప్రయోజనం అందడం లేదన్నారు. తన క్షేత్రస్థాయి పర్యటనలో లబ్ధిదారుల నుంచి ఎదురైన అనుభవాలను ఆయన ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అర్హులై ఉన్నప్పటికీ కొందరికి ప్రభుత్వం ఇస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, పింఛన్ తదితరాలు అందడం లేదని ఆందోళన వ్యక్తపరిచారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు తప్పకుండా అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని సూచించారు. సాంకేతిక కారణాలతో ఎవరైతే ఇలాంటి వాటికి దూరమవుతున్నారో వారిని మొదట గుర్తించాలన్నారు. ఆ తరువాత లబ్ధిదారుల వారిగా పరిష్కార మార్గం ఏమిటో తెలుసుకొని సమగ్ర వివరాలతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఇలాంటి సాంకేతిక సమస్యలు హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లో అక్కడక్కడ ఉన్నట్టు గుర్తించడం జరిగిందన్నారు. వీటిని సరిచేయడానికి మరోసారి హౌస్ హోల్డ్ మ్యాపింగ్ లో సవరణలు చేయటానికి వీలుగా అవకాశం కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వం నుండి అనుమతిరాగానేనిర్దేశించినసమయంలోపువాటినిసరిదిద్దేలా ముందే వివరాలు నమోదుచేసిపెట్టుకోవాలన్నారు. గడువుముగిసేలోగాఅన్నీ వివరాలు పూర్తిస్థాయిలో నమోదు చేయాలని, ఆ తర్వాత ఒక లబ్ధిదారుడు కూడా తనకు ఫలానా సంక్షేమ పథకం అందలేదని ఫిర్యాదు చేయటానికి వీలులేదని స్పష్టం చేశారు. పిఫోర్ విధానం ద్వారా పేదలకు చేయూతనివ్వండి : సమాజంలో పేదలు, నిరుపేదలను ఆదుకోవడానికి ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలతో పాటు ధనవంతులు, స్థితిమంతుల ద్వారా అవసరమైన సహాయాన్ని అందించేలా పి4 విధానాన్ని ప్రభుత్వం రూపొందించిందనీ అన్నారు. వెనుకబాటు తనంతో ఇబ్బంది పడుతున్న వారెవరు..? వారికి ఏవిధమైన సాయం అవసరమో గుర్తించాలన్నారు. పేదలకు సాయం చేయాలన్న గుణం ఉన్న ధనవంతుల ద్వారా వారికి అవసరమైన చేయూత అందేలా చూడాలన్నారు. ఒక్కో దాతకు కొన్ని పేద కుటుంబాలను అప్పగించాలని సూచించారు. రాయదుర్గం నియోజకవర్గం వెనకబడ్డ ప్రాంతమైన సాయం చేసే గుణంలో ఇతర నియోజకవర్గాలతో ఏమాత్రం తీసిపోదని రుజువు చేయాలన్నారు. ఎదుటివారి సంతృప్తిలో తమ సంతోషాన్ని చూసుకోగలిగిన వారు నిజమైన ఆనందాన్ని అనుభవిస్తారని తెలియచేశారు.

# మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రేరణతో యువతలో జాతీయ స్ఫూర్తి పెరుగుతోంది

ఘనంగా ఏ.బి.వి.పి శోభాయాత్ర - దేశ సేవ కోసం విద్యార్థి శక్తిని మేల్కొల్పిన ఏబీవీపీ.. హరీష్ బాబు

**ధర్మవరం, జూలై 4 మనంన్యూస్** : జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ధర్మవరం పట్టణంలో శోభాయాత్ర ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పాల్గొని జెండా ఊపి శోభాయాత్రను ప్రారంభించారు. శోభాయాత్రలో మూడు వేల మందికిపైగా విద్యార్థులు ఏ.బి.వి.పి జెండాలతో నినాదాలు చేస్తూ పాల్గొన్నారు.. విద్యార్థుల సమూహంతో ధర్మవరం పట్టణం సందడిగా మారింది. ఈ సందర్భంగా నియోజకవర్గం ఇంచార్జి హరీష్ బాబు మాట్లాడుతూ ఏబీవీపీ 77 సంవత్సరాల విజయ ప్రస్థానంలో విద్యార్థి హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. విద్యార్థి సమస్యలు ఉన్న ప్రతి చోటా పరిషత్ చైతన్యాన్ని చూపిందన్నారు. విద్యార్థులు దేశ భవిష్యత్తుకి మూలస్తంభాలుగా మారాలన్న దిశగా ఏబీవీపీ చేస్తున్న కృషి అభినందనీ యమన్నారు. ఎమర్జెన్సీ సమయంలో దేశంలో చీకటి పాలన ఏర్పడినప్పుడు, ఏబీవీపీ కార్యకర్తలు దేశంలోని స్వేచ్ఛా విలువల కోసం కారాగార జీవితాలను అనుభవించారన్నారు. అటువంటి విద్యార్థుల త్యాగాల వల్లే ఏ.బి.వి.పి.కి ఒక ప్రత్యేక స్థానం వచ్చిందన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ విద్యార్థి శక్తికి ఎంత ప్రాధాన్యత ఇస్తారో గుర్తు చేస్తూ, సత్య కుమార్ యాదవ్ దేశభక్తి, యువజన శక్తిని ప్రోత్సహించే దిశగా పనిచేస్తున్నారన్నారు.. ఆయన ప్రేరణతో ఎంతోమంది యువత దేశ సేవలోకి వస్తున్నారన్నారు.. విద్య, ఆరోగ్యం రంగాల్లో ఆయన తీసుకుంటున్న చర్యలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఏబివిపి నగర సంయుక్త కార్యదర్శి గిరి, జిల్లా కన్వీనర్ వాసుదేవ్, ఏబీవీపీ నాయకులు రాజేష్, విష్ణు, శశి, చరణ్, దయా, తరుణ్, పూర్వ ఏబీవీపీ కార్యకర్తలు, బీజేవైఎం నాయకులు మహేష్, పట్టణ, మండలాల అధ్యక్షులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి నాయకుడు మృతి నివాళులర్పించిన టిడిపి శ్రేణులు

**చెన్నేకొత్తపల్లి జూలై 4 మనంన్యూస్** : మండలంలోని పులేటిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పరిగి నారాయణరెడ్డి(57) (జీపు నారాయణరెడ్డి ) శుక్రవారం అనారోగ్యముతో తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందారు. విషయం తెలుసుకున్నతెలుగుదేశం పార్టీ నాయకులు నారాయణ రెడ్డి పార్థివదేహానికి నివాళిలు అర్పించడం జరిగింది.



# ప్రభుత్వాసుపత్రిలో సిటీ స్కాన్ ఏర్పాటుకు ఆరా



**హిందూపురం జూలై 04 (మనం న్యూస్)** : హిందూపురం బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు కరణం నాగేష్ బాబు విజయవాడలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ని అడిగిన వెంటనే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి సాంక్షన్ చేసిన సిటీ స్కాన్ మిషన్ గురించి మాజీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆసుపత్రిఇంచార్జ్‌సూపరింటెండ్ డా. అన్నపూర్ణని కలిసి వాటి వివరాల గురించి మాట్లాడటం జరిగినది. పేద ప్రజలు ఆసుపత్రిలో సిటి స్కాన్ లేకపోవడం వల్ల ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు. పేదలు కష్టాలను అర్థం చేసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌కు కృతజ్ఞతలు తెలిజేసినారు. బిజెపిరూరల్ అధ్యక్షులు చక్రపాణి రెడ్డి మాజి పట్టణ శాఖ నాయకులు అర్జున్ రవి సత్యనారాయణ ఫక్రుద్దీన్ నంజప్ప మూర్తి ముత్యాలప్ప పాల్గొన్నారు.

# అనంత నగరపాలక సంస్థ లో జనన, మరణ ధ్రువీకరణ పత్రాలకు మామూళ్లు వసూళ్లు

**జాయింట్ కలెక్టర్‌కు జిల్లా వినియోగదారుల సేవా సంఘం పిర్యాదు**



**అనంతపురం జులై 04 మనం న్యూస్ ప్రతినిధి:** అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలో జనన, మరణ ధ్రువీకరణ పత్రాలకు వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని జిల్లా వినియోగదారుల సేవా సంఘం వారు జాయింట్ కలెక్టర్ కు పిర్యాదు చేశారు. శుక్రవారం సంఘం నాయకులు కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ్ శర్మను కలిశారు.స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో జనన, మరణ ధ్రువీకరణ పత్రాలకు రు. 500నుండి మూడు వేల రూపాయల దాకా వసూలు చేస్తున్నారన్నారు.వివిధ పనులకోసం కార్యాలయానికి వెళ్లే వారిని అనవసరంగా తిప్పుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. మామూళ్లు ఇచ్చుకున్నవారికి పనులు జరుగు తున్నాయన్నారు.మీ సేవా కేంద్రాల వారితో లోపాయికారి ఒప్పందం చేసుకొని వారి ద్వారా వందలాది రూపాయలు దండుకుంటున్నారన్నారు. ముఖ్యంగా శాశ్వత ధ్రువీకరణ పత్రాల మంజూరుకు ప్రజలను ముప్పతిప్పలు పెడుతున్నారన్నారు. ఇటువంటి దోపిడీని అరికట్టాలంటే కార్యాలయంలోని ప్రతి సీటు వద్ద సి. సి. కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిదంగా మీ సేవా కేంద్రాలలో కూడా ఏ సేవకు ఎంత అన్న బోర్డును ప్రదర్శించా లన్నారు.ఏ సర్టిఫికెట్ కు ఎంత చెల్లించాలన్నది వినియోగదారులకు స్పష్టంగా తెలియాలన్నారు. మీ సేవా కేంద్రాల వారు వినియోగదారుల పట్ల వ్యవహారిస్తున్న తీరు ఏ మాత్రం సంతృప్తి కరంగా లేదన్నారు.కనీసం రసీదులు కూడా ఇవ్వడం లేదన్న పిర్యాదులు ఉన్నాయన్నారు.ఒక ఐడి ని రెండు మూడు చోట్ల వినియోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయన్నారు. కనుక మీసేవ కేంద్రాలపై విజిలెన్స్ విచారణ జరిపిస్తే వారి అవినీతి అక్రమాలు వెలుగులోకి రాగలవన్నారు. అదేవిదంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో కూడా వివిధ పనుల కోసం వెళ్లే వారిని సంబంధిత అధికారులు విచారించి వారి ఇబ్బం దులు తెలుసు కోవాలన్నారు.ముఖ్యంగా అధికారులు, సిబ్బంది పనితీరును గమనిస్తుండాలన్నారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాల న్నారు.నగరంలోని మునిసిపల్ పార్కులు, వ్యాయామ శాలల నిర్వహణ ఏమాత్రం సరిగా లేదన్నారు. దీనితో పలు పార్కుల్లో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.చెరువు కట్టపై గల వ్యాయామశాలను ఎవరూ పట్టించుకోనందున అది సులభ్ కాంప్లెక్స్‌గా మారిపోయి ందన్నారు.ఆ ప్రాంతంలో దుర్వాసన వెదజల్లుతోందన్నారు. ఉదయం, సాయంకాలం వాకింగ్ కు వెళ్లే వారు ముక్కు మూసుకొని వెళ్తున్నారన్నారు.కనుక వెంటనే చర్యలు చేపట్టి పార్కులు, వ్యాయామా శాలలను అభివృద్ధి చేయాలన్నారు. ఇక నగరంలో స్వీట్ స్టాల్స్, బేకరీలు విపరీతంగా ఉన్నాయి కానీ పరిశుభ్రత లేదన్నారు. వీటిల్లో కూడా ధరల పట్టిక లేదని, ఇష్టారాజ్యాంగ అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు.ముఖ్యంగా వీటిలో తాగునీటీ సౌకర్యం లేదని, అక్కడ తిన్న వారికి తాగునీరు ఉచితంగా అందించాల్సి ఉండగా వాటర్ బాటిళ్లు అంటగడు తున్నారన్నారు. నాశిరకంవాటర్ బాటిళ్లను అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు. ఇక పట్టణంలో వివాహాది శుభకార్యాలు, ఫంక్షన్లు, తదితర కార్యక్ర మాలు, ప్రదర్శనలకు డి.జె సౌండ్ సిస్టం వాడుతున్నారని, దీనితో శబ్ద కాలు ష్యం ఏర్పడు తోందన్నారు.సంబంధిత అధికారులతో ఎటు వంటి అనుమతులు లేకుండా విపరీతమైన సౌండ్ తో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నార న్నారు. ఈ విదంగా అనేక సమస్యలను జిల్లా వినియోగదారుల సేవా సంఘం వారు జె.సి.దృష్టికి తీసుకెళ్లారు. పరిశీలించి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సర్వీస్ అసోషియేషన్ అధ్యక్షులు భూపాలం సతీష్ బాబు, కార్యదర్శి పి. భుజంగ రావు, ఉపాధ్యక్షులు అంకె రామలింగమయ్య,కోశాధికారి బాల పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణని ఆపాలి

**యువ వైద్యులపై పోలీసుల దాడులని ఖండిస్తున్నాం - ప్రభుత్వ విద్యకి పెద్దపిట వేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే**



**అనంతపురం జులై 04 మనంన్యూస్ :** కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యను నిరుగారుస్తున్నారని వైస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్ విమర్శించారు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ డాక్టర్ కావాలనుకుంటున్న పిల్లలు విదేశాల్లో చదువుకునే ఇబ్బంది లేకుండా మన రాష్ట్రములో ప్రభుత్వ రంగంలో 17 మెడికల్ ప్రభుత్వ కళాశాలలు తెచ్చి వాటి ద్వారా 2550 సీట్లని తీసుకొని వచ్చి 5 కాలేజీలని ప్రారంభించింది మిగిలిన కాలేజీలను కూడా పూర్తిచేసే స్థాయికి తీసుకొనివస్తే కేంద్ర ప్రభుత్వం సీట్లని ఇస్తే మాకు సీట్లు వద్దు అని రాసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదని ఫార్టీ ఇయర్స్ ఇండస్ట్రీ అంటూ ప్రభుత్వ విధానాన్ని ప్రయివేట్ చేయడం ఏంటని ఇప్పుడు కొత్తగా ఎవరికీ అనుమానం రాని రీతిలో దానికో కొత్త పేరు కూడా పెట్టారు పీపీపీ విధానం అంటూ కొత్త పాట పాడడం ప్రారంభించారు ఈ పీపీపీ విధానం వైద్య కళాశాలల్లో అమలు చేయడం వలన కొన్ని వందల మంది మెరిట్ విద్యార్థులకు ఎంబిబిఎస్ విద్య దూరమౌతుంది.కూటమి ప్రభుత్వంలో కీలక నేతగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మెడికల్ కళాశాలను 100% ప్రభుత్వ కళాశాలలుగా కొనసాగిస్తామని తొలుత విద్యార్థులకు హామీ ఇచ్చి దానిని ఏమార్చారని తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,నారాయణ మెడికల్ కళాశాల వంటి ప్రైవేటు విద్యాసంస్థలకు దోచి పెట్టేందుకే పీపీపీ విధానాన్ని తీసుకువచ్చారన్న వాస్తవం అందరికీ అర్థంఅయిందని ఫలితంగా వైద్య కళాశాలలు పూర్తిగా కార్పొరేట్ శక్తుల పరమై రాష్ట్రంలో పేద మెరిట్ విద్యార్థులకు ఎంబీబీఎస్ విద్య కలగానే మిగిలిపోతుందని దీనివల్ల నష్టపోయేది కేవలం విద్యార్థులు మాత్రమే కాక ప్రభుత్వ కళాశాలలు ఏర్పడితే కొన్ని వందల పడకలతో కూడిన ప్రభుత్వ ఆసుపత్రి కూడా ఏర్పడుతుందని తద్వారా లక్షల మంది పేద వర్గాల ప్రజలకు ఉచిత వైద్యం అందుతుందని ప్రయివేటికరణ ఆపాలని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు నియోజకవర్గ అధ్యక్షులు కైలాష్, నారప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలు మేము నడపలేమని వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ సిగ్గు లేకుండా ప్రకటించిన నేపథ్యంలో అటు పేద విద్యార్థులు వైద్య విద్యకు, ఇటు పేద ప్రజలు వైద్య సేవకు దూరమవుతున్నారని వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్‌గా మేము ఒకటే స్పష్టంగా చెప్పదలుచుకున్నామనివిలువైన ప్రజాధనం, ప్రభుత్వ ఆస్తులను నిలువు దోపిడి చేయడం కోసమే కూటమి ప్రభుత్వం పీపీపీ స్కీమ్ పేరిట భారీ స్కామ్‌కు శ్రీకారం చుట్టిందని మండిపడ్డారు ప్రభుత్వ,ప్రైవేట్ భాగస్వామ్యం అంటూ ప్రభుత్వ సంస్థలను తనవారికి కారు చౌకగా తెగనమ్మే కుట్రకు తెరతీసిందనిఈ కుట్రలో అనేకమంది ప్రజాప్రతినిధులు, మంత్రులు సైతం భాగస్వాములే అంటూ అందుకు ఉదాహరణనే 50 ఎకరాల భూమిని కేవలం 5వేల రూపాయలకు 66 ఏళ్ల పాటు ఎవరైనా లీజుకు ఇస్తారా అంటూ మండి పడ్డారుజిల్లా ఉపాధక్ష్యులు మంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థని నాశనం చేస్తున్నారని విద్యా శాఖ,ఆరోగ్య శాఖ మంత్రిపూర్తిగావిఫలంచెందరినిఆరోపించారు కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు హరినాథ్ రెడ్డి, అశోక్ నగర కార్యదర్శులు పులి కార్తికేయ, రాహుల్ రెడ్డి వంశీ నాయుడు,నరేంద్ర రెడ్డి,రాజు, గౌస్, తదితరులు పాల్గొన్నారు

# పన్ను ఎగవేతదారులను కట్టడి చేయాలి

**– బెస్ట్ ప్రాక్టీసెస్ అమలుకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ను ఇంటర్ డిపార్ట్మెంటల్ అనుసంధానం చేయాలి.. లైవ్ సమాచారం అందుబాటులో ఉంటే ఉపయోగకరం**

**– కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రులతో కూడిన కమిటీ వర్చువల్ సమావేశంలో పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్**



**అనంతపురం, జులై 04 మనం న్యూస్ ప్రతినిధి :** దేశవ్యాప్తంగా వస్తున్న జీఎస్టీ పన్నుల సరళిని పరిశీలించడానికి ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీ శుక్రవారం న్యూఢిల్లీలో శుక్రవారం సమావేశమయ్యింది.. గోవా ముఖ్యమంత్రి నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీలో సభ్యులుగా ఉన్న రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అనంతపురం కలెక్టరేట్ లోని ఎన్ఐసి భవనం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ కమిటీలో సభ్యులుగా గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ పి. సావంత్ కన్వీనర్‌గా ఉన్నారు. సభ్యులుగా బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి, చత్తీస్ గడ్ ఆర్థిక మంత్రి ఓం ప్రకాష్ చౌదరి, గుజరాత్ ఆర్థిక,ఇంధన శాఖ మంత్రి కనుభాయ్ దేశాయ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవర్, పంజాబ్ ఆర్థిక మంత్రి హర్పాల్ సింగ్ చీమా, తమిళనాడు ఆర్థిక, మానవ వనరుల శాఖ మంత్రి తంగం తెన్నరసు, తెలంగాణ ఆర్థిక, ప్రణాళిక, ఇంధన వనరుల శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కలు ఉన్నారు. ఈ కమిటీ సమావేశంలో ఎస్జీఎస్టీ, ఐజీఎస్టీ పన్ను చెల్లింపులపై, జీఎస్టీ పన్ను ఎగవేత దారుల గుర్తింపు, వాటి కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.మరింత మెరుగ్గా జీఎస్టీ వసూళ్లకు పన్ను లీకేజీలు లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై, వివిధ రాష్ట్రాలు అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్ తదితర అంశాలపై కమిటీ సభ్యులు చర్చించడం జరిగింది. వే బిల్లులు, వాహన్,ఫాస్ట్రాగ్ తదితర అంశాలపై చర్చించారు.డేటా అనలిటిక్స్, జీఎస్టీ డేటా అనాలిసిస్ చేయడం ద్వారా తీసుకోవలసిన చర్యలపై కూలంకషంగా చర్చించారు. పంజాబ్, ఛత్తీస్ ఘడ్, బీహార్, గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఆయా రాష్ట్రాలు జీఎస్టీ పన్నుల వసూలుకు, పన్ను ఎగవేతకు పాల్పడే వారిపై నిబంధనల మేరకు తీసుకు ంటున్న చర్యలపై, ఇన్నోవేటివ్ చర్యలపై చర్చించారు. జీఎస్టీ అమలులో ఆంధ్రప్రదేశ్ లో చేపడుతున్న పలు చర్యలపై, బెస్ట్ ప్రాక్టీసెస్ పై వివరించారు.ఎ.ఐ. ఎనేబుల్డ్ యాప్ జీఎస్టీ అధికారులకు ఎంతగానో ఉపయోగ పడుతోందన్నారు., ఆటోమేటెడ్ వెరిఫికేషన్ ద్వారా 37 జీఎస్టీ రిటర్న్లు క్షణాల్లో డౌన్లోడ్ చేసుకోవచ్చున్నారు. జ్ఞాన క్షేత్రం అనే కాంప్రహెన్సివ్ డిజిటల్ ప్లాట్ఫారం ద్వారా జీఎస్టీ వివరాలు, స్టాండర్డ్ ఆపరేటింగ్ సిస్టమ్, బెస్ట్ ప్రాక్టీసెస్ అందుబాటులో ఉపయోగకరంగా ఉందన్నారు. అనలిటిక్స్, ఎన్ఫోర్స్మెంట్ తదితర అంశాలను కమిటీకి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ నేటి సమీక్ష ఎంతో ఫలవంతంగా జరిగిందని, పలు రాష్ట్రాలు అమలు చేస్తున్న డేటా అనలిటిక్స్, ఎన్ఫోర్స్మెంట్ విధానాలు పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం



తరపున తాను కోరుకునేది జీఎస్టీ డేటా యాక్సెస్ అన్ని రాష్ట్రాల ఇంట్రా స్టేట్ అండ్ ఇంటర్ స్టేట్ స్థాయిలోని సమాచారం లైవ్‌గా యాక్సెస్ అందుబాటులో ఉంటే పన్ను ఎగవేతదారులను కట్టడి చేయడానికి వీలవుతుందన్నారు. బెస్ట్ ప్రాక్టీసెస్ అమలుకు ఇంటర్ డిపార్ట్మెంటల్ అనుసంధానం చేస్తూ లైవ్ సమాచారం అందుబాటులో ఉండేలా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో అనుసంధానం చేస్తే ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పటిష్ఠమైన వ్యవస్థ ఏర్పడుతుందని తెలిపారు. నేటి జీఎస్టీ రెవెన్యూ అనలిటిక్స్ పై మంత్రుల బృందం సమావేశం ఫలవంతమైనదని,వచ్చేసమావేశంలో మరింత విస్తృతంగా పురోగతితో చర్చిస్తా మన్నారు. ఈ విషయాన్ని కమిటీకి నేతృత్వం వహించిన గోవా ముఖ్యమంత్రి తెలిపారు.